### తప్పిన కేటీఆర్ అంచనాలు -

# కవితకు బెయిల్ లేనట్లే

ఢిల్లీ : కవిత బెయిల్ ప్రాసెస్లో ఉందని వచ్చే వారంలో బెయిల్ వస్తుందని కేటీఆర్ అంచనాలు తలకిందులు అయ్యాయి. సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయలేదు. సీబీఐ, ఈడీ వాదనలు విన్న తర్వాతనే నిర్ణయం ప్రకటిస్తామని వాటికి నోటీసులు జారీ చేసింది. మార్చి పదిహేనో తేదీ నుంచి జైల్లో ఉంటున్న ఎమ్మెల్సీ కవితకు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు జస్టిస్ గవాయి, జస్టిస్ విశ్వనాథన్ ధర్మాసనం నిరాకరించింది.

కవిత తరపున ముకుల్ రోహత్గీ వాదనలు

ఎమ్మెల్సీ కవిత తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. 5 నెలలుగా కవిత జైల్లో ఉన్నారని.. ఓ ప్రజాప్రతినిధిగా, మహిళ అయిన కవితను ఇంకెంత కాలం జైల్లో ఉంచుతారు అంటూ రోహత్గీ దర్యాప్తు సంస్థల తీరును ప్రశ్నించారు. ఈ కేసులో ఇప్పటికే మనీష్ సిసోడియా, కేజ్రీవాల్ బెయిల్ పొందా రని కవిత కూడా బెయిల్కు అర్హురాలేనన్నారు. కేసు పెట్టిన ఈడీ, సీబీఐలకు తాము నోటీసులు జారీ చేస్తామని జస్టిస్ గవాయి చెప్పారు.

దర్యాప్తు సంస్థల వాదనలు విన్న తర్వాతే మధ్యంతర బెయిల్పై నిర్ణయం

అయితే మధ్యంతర బెయిల్ అయినా ఇవ్వండి అని కవిత లాయర్ రోహత్గీ ధర్మాసనానికి విజ్ఞప్తి చేశారు. ఇందుకు జస్టిస్ గవాయి నిరాకరించారు. దర్యాప్తు సంస్థల అభిప్రాయాలను వెల్లడించిన తర్వాతే వాదనలు వింటామని అప్పటి వరకు మధ్యంతర బెయిల్ ఇవ్వలేమన్నారు.తదుపరి విచారణను ఆగస్టు 20వ తేదీకి వాయిదా వేశారు. ఈ లోపు అఫిడవిట్ ఫైల్ చేయాలని ఈడీ, సీబీఐలకు ఆదేశాలు జారీ చేశారు.

ఈ వారంలో బెయిల్ వస్తుందనుకున్న కేటీఆర్

కవిత ఆరోగ్యం బాగోలేదని మెడికల్ గ్రౌండ్స్ మీద అయినా బెయిల్ మంజూరు చేస్తారని బీఆర్ఎస్ వర్గాలు ఆశలు పెట్టుకున్నాయి. అయితే పిటిషన్ దాఖలు చేసిన వెంటనే దర్యాప్తు సంస్థల వాదనలు వినకుండా బెయిల్ మంజూరు చచ్చేయడం కష్టం. అందుకే.. మధ్యంతర బెయిల్ కోసం కవిత లాయర్ పట్టుబట్టారు. కానీ ప్రయోజనం లేకపోయింది. కవిత మరో పదిరోజుల పాటు జైల్లో ఉండాల్సింది. ఒక వేశ దర్యాప్తు సంస్థలు కవితపై మరీ కఠిన వైఖరి కాకుండా కాస్త సాఫ్ట్ గా వ్యవహరిస్తే ఆమెకు బెయిల్ లభించే అవకాశం ఉంది. ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం సిసోడియాకు బెయిల్ లభించింది. ఆయన పదిహేడు నెలల పాటు జైల్లో ఉన్నారు. ఈడీ కేసులో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ కు బెయిల్ లభించింది కానీ.. సీబీఐ కేసులో లభించలేదు. ఆ బెయిల్ కోసం ఆయన ప్రయత్నిస్తున్నారు. అప్రూవర్లుగా మారిన వారంతా బెయిల్ పొందారు. కానీ కవిత మాత్రం..దాదాపుగా ఐదు నెలలుగా జైల్లో ఉన్నారు.

## తిరుమల ఘాట్ రోడ్లపై బైకుల రాకపోకలపై ఆంక్షలు... ఎందుకంటే...!

అమరావతి : ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం తిరుమల ఘాట్ రోడ్లపై బైకుల రాకపోకలపై ఆంక్షలు విధించారు. రెండు ఘాట్ రోడ్లలో ఉదయం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు మాత్రమే బైకులను అనుమతిస్తామని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) వెల్లడించింది. ఆగస్టు, సెప్టెంబరు మాసాలు వన్యప్రాణులు సంతానోత్పత్తి జరుపుకునే కాలం అని తెలిపింది. అందుకే, అటు వన్యప్రాణుల ప్రయోజనాలు, ఇటు భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ద్విచక్రవాహనాల రాకపోకలపై ఆంక్షలు విధించినట్టు టీడీపీ వివరించింది. ఈ ఆంక్షలు ఆగస్టు 12 నుంచి సెప్టెంబరు 30 వరకు అమల్లో ఉంటాయని, ఈ ఆంక్షలను భక్తులు గమనించాలని పేర్కొంది.

## దేశవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు దిగిన డాక్టర్లు.. ఆర్జీ కార్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ రాజీనామా

ఢిల్లీ : కోల్‌కతా లోని ఆర్జీ కార్ మెడికల్ కాలేజీ , హాస్పిటల్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రైనీ వైద్యురాలిపై అత్యాచారం, హత్య ఘటన దేశ వ్యాప్తంగా తీవ్ర దుమారం రేపుతోంది. ఈ ఘటనకు నిరసనగా దేశవ్యాప్తంగా పలు ఆసుపత్రుల వైద్యులు సోమవారం నిరవధిక సమ్మెకు దిగారు. ఈ కేసు విచారణ పూర్తయ్యే వరకు ఎంపిక సేవలను నిలిపివేస్తున్నట్లు ఢిల్లీ, ముంబై, కోల్‌కతాతో పాటు అనేక ఇతర నగరాల్లోని వైద్యులు ప్రకటన చేశారు. వైద్య సిబ్బందికి తగిన భద్రత కల్పించాలని ఈ మేరకు డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు ఈ ఘటన నేపథ్యంలో ఆర్జీ కార్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ సందీప్ ఘోష్ రాజీనామా చేశారు . సోషల్ మీడియాలో జరుగుతున్న అవమానాన్ని తాను భరించలేకపోతున్నానని వ్యాఖ్యానించారు. 'నా పేరుతో రాజకీయ ప్రకటనలు చేస్తున్నారు. నా వ్యాఖ్యల్ని వక్రీకరిస్తున్నారు. సోషల్ మీడియాలో జరుగుతున్న అవమానాన్ని భరించలేకపోతున్నా. నన్ను తొలగించేందుకే కొందరు కుట్రపన్ని విద్యార్థులను రెచ్చగొడుతున్నారు. నిందితులకు శిక్ష పడాలని కోరుతున్నాను. చనిపోయిన అమ్మాయి నా కూతురు లాంటిది. నేను కూడా ఓ పేరెంట్‌నే.. పేరెంట్‌గానే రిజైన్ చేస్తున్నాను' అని డాక్టర్ ఘోష్ తెలిపారు. తాను ఓ ఆర్థోపెడిక్ సర్జన్‌ని అని జీవనోపాధి పొందగలనని ఈ సందర్భంగా ఘోష్ పేర్కొన్నారు. 'సందీప్ ఘోష్ రాజీనామా చేయలేరని అందరూ అనుకున్నారు. నేను నిజాయితీ పరుడిని. ఈ బాధ్యతలు చేపట్టాక అవినీతిని అరికట్టాను. ఆసుపత్రి అభివృద్ధికి, రోగుల ప్రయోజనాలకు ఎంతో కృషి చేశాను' అని వ్యాఖ్యానించారు. పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రైనీ డాక్టర్ శవ పరీక్ష నివేదిక వెలువడింది. ఆమెపై లైంగిక దాడి చేసిన అనంతరం హత్య చేసినట్టు అది నిర్ధారించింది. ఈ కేసులో ఒక నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. అతడు హాస్పిటల్‌తో ఎలాంటి సంబంధం లేని బయటి వ్యక్తి అని, ఘటన జరిగిన రోజు అతను దవాఖానలోని అన్ని విభాగాలలో స్వేచ్ఛగా తిరిగాడని పోలీసులు శనివారం తెలిపారు. అతని కదలికలు అనుమానాస్పదంగా ఉన్నాయని, ఈ నేరంతో అతడికి ప్రత్యక్ష సంబంధం ఉన్నట్టు అనుమానిస్తున్నట్టు వారు చెప్పారు. అతడిని సెల్దా కోర్టులో హాజరుపర్చగా న్యాయస్థానం 14 రోజుల పోలీస్ రిమాండ్‌కు ఆదేశించింది. ఛాతీ వైద్య విభాగంలో పీజీ రెండో సంవత్సరం విద్యార్థిని అయిన బాధితురాలు గురువారం రాత్రి డ్యూటీలో ఉండగా ఆమెను హత్య చేశారు. సెమినార్ హాల్‌లో అర్ధనగ్నంగా పడిఉన్న ఆమె దేహంపై గాయాల గుర్తులున్నాయి. ఈ కేసుకు సంబంధించి ఇద్దరు డాక్టర్లను కూడా పోలీసులు విచారిస్తున్నారు. తన కుమార్తెపై అత్యాచారం చేసి హత్య చేశారని బాధితురాలి తండ్రి ఆరోపించారు. అయితే వాస్తవాలు కప్పిపుచ్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. ఇది ఒక దురదృష్టకర ఘటన అని, హంతకుడికి ఉరి శిక్ష వేయించడానికి తమ ప్రభుత్వం వెనుకాడదని బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అన్నారు.

## జూనియర్ డాక్టర్పై లైంగికదాడి ఘటన. విచారణపై మమతా బెనర్జీ కీలక వ్యాఖ్య

ఢిల్లీ : జూనియర్ డాక్టర్పై లైంగికదాడి, హత్య ఘటనపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసును ఆదివారం నాటికి దర్యాప్తు చేయాలని, లేదంటే సీబీఐకి అప్పగిస్తామని పోలీసులకు అల్టిమేటం జారీ చేశారు. ఈ కేసును పోలీసులు వారం రోజుల్లో పరిష్క రించాలన్నారు. లేదంటే సీబీఐకి అప్పగిస్తామన్నారు. ఈ ఘటనపై ప్రతిపక్ష బీజేపీ నుంచి తీవ్ర విమర్శలు వస్తున్న నేపథ్యంలో పోలీసులకు ఆమె డెడ్ లైన్ విధించారు. మమతా బెనర్జీ ఈరోజు మృతురాలి ఇంటికి వెళ్లి, ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఈ కేసులో మరింతమంది నిందితులు ఉంటే ఆదివారంలోగా అరెస్ట్ చేస్తామన్నారు. అప్పటి లోగా రాష్ట్ర పోలీసులు కేసును ఛేదించకుంటే కేంద్ర దర్యాప్తు సంస్థకు అప్పగిస్తామన్నారు. ఈ కేసుపై ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ జరగాలని కోరుకుంటున్నామన్నారు. ఇదే సమయంలో ఆమె సీబీఐ, ఈడీలపై విమర్శలు చేశారు. సీబీఐ విజయాల రేటు తక్కువగా ఉందన్నారు. చోరీకి గురైన రవీంద్రనాథ్ ఠాగూర్ నోబెల్ బహుమతి కేసును వాళ్లు ఇంకా పరిష్కరించలేదన్నారు. కాగా, జూనియర్ డాక్టర్ పై లైంగికదాడి కేసులో ఒకరి కంటే ఎక్కువ మంది నేరానికి పాల్పడి ఉండొచ్చని, లేదా, వారు నిందితుడికి సహకరించి ఉండొచ్చని కోల్కతా పోలీస్ కమిషనర్ వినీత్ గోయల్ అన్నారు. ఈ కేసును దర్యాప్తు చేస్తున్నామన్నారు. అనుమానితుల గురించి తెలిసిన వైద్య విద్యార్థులు ఫోన్ చేసి సమాచారం ఇవ్వడం కోసం హెల్ప్ లైన్ నెంబర్ను కూడా ప్రారంభించామన్నారు.

# జగన్ అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారు

మొదటి పేజి తరువాయి

జగన్ అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. సెక్యూరిటీ లేకపోతే ప్రజలు తిరగబడతారని భయపడుతున్నారని ఎద్దేవా చేశారు. రూల్స్ ప్రకారం మాజీ ముఖ్యమంత్రికి ఇవ్వాల్సిన భద్రత కల్పించామని చెప్పారు. రాష్ట్రంలో 20వేల మంది పోలీసుల కొరత ఉంటే ఆయనకు 900 మంది సెక్యూరిటీ కావాలా అని మండిపడ్డారు. రాజమండ్రి సెంట్రల్ జైలును హోంమంత్రి వంగలపూడి అనిత సోమవారం పరిశీలించారు. జైలు ఆధ్వర్యంలో పెట్రోలు బంక్‌ను ప్రారంభించిన అనంతరం.. సెంట్రల్ జైలులో ఖైదీలకు కల్పిస్తున్న సౌకర్యాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా స్నేహ బ్లాక్ వద్దకు వెళ్లాక హోం మంత్రి భావోద్వేగానికి గురయ్యారు. అప్పటి వైసీపీ ప్రభుత్వం చంద్రబాబును జైలుకు పంపించడాన్ని ఆమె గుర్తుకు తెచ్చుకున్నారు. తమ నాయకుడిని 53 రోజులు అన్యాయంగా జైల్లో ఉంచారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ రోజులు గుర్తుకువచ్చి బాధగా అనిపిస్తుందని అన్నారు. వైసీపీ పాలనలో అక్రమ కేసులకు చంద్రబాబు కూడా బాధితుడిగా మారారని పేర్కొన్నారు. అక్రమ పాలనలో రాష్ట్రంలో ప్రజాస్వామ్య విలువలు పాతాళానికి పడిపోయాయని తెలిపారు. వాళ్ల పాపాలు పండాయని.. అందుకే జన నాయకుడిని బాధపెట్టిన వైసీపీని పాతాళానికి తొక్కేలా ప్రజలు బలమైన తీర్పు ఇచ్చారని వ్యాఖ్యానించారు. రానున్న రోజుల్లో సెంట్రల్ జైలులో సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతామని వంగలపూడి అనిత తెలిపారు. జైలు సిబ్బందికి ఆరోగ్య భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు. పోలీసు సిబ్బంది తరహాలో తమకు కూడా ఈఎల్స్ కావాలని జైలు సిబ్బంది అడిగారని.. ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. సెంట్రల్ జైలులో డీఅడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయాలనే డిమాండ్‌ను కూడా ప్రభుత్వానికి విన్నవిస్తానని అన్నారు. అలాగే ఖైదీలకు క్షమాభిక్షను కూడా తిరిగి తీసుకొస్తామని చెప్పారు.

# తెలంగాణపై కన్నేసిన ఏపీ సీఎం చంద్రబాబు...

మొదటి పేజి తరువాయి

ఈ క్రమంలో రాష్ట్రంలో టీడీపీతోపాటు కమ్యూనిస్టులను కనుమరుగు చేశారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన టీడీపీ, కమ్యూనిస్టు ఎమ్మెల్యేలను బీఆర్ఎస్(టీఆర్ఎస్)లో విలీనం చేసుకున్నారు. తర్వాత 2018 ఎన్నికల నాటికి ఆ పార్టీ ఉనికే లేకుండా చేయాలనుకున్నారు. కానీ కాంగ్రెస్ పార్టీతో కలిసి టీడీపీ మళ్లీ పోటీ చేసింది. కానీ ప్రభావం చూపలేదు. అదే సమయంలో 2019లో ఏపీ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో టీడీపీ ఓడిపోయింది. దీంతో టీడీపీ తెలంగాణతో దాదాపు కనుమరుగైంది. తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలు కూడా గులాబీ గూటికి చేశారు. వేళ్లపై లెక్క బెట్టేంత మందే ప్రస్తుతం పార్టీలో మిగిలారు. అయితే ఇప్పుడు ఏపీలో టీడీపీ మళ్లీ అధికారంలోకి రావడంతో టీటీడీపీ నేతలు కూడా మళ్లీ యాక్టివ్ అవుతున్నారు. దీంతో.. తెలంగాణలోనూ పార్టీని బలోపేతం చేయడంపై ఏపీ సీఎం చంద్రబాబు దృష్టి సారించారు.

త్వరలో కొత్త అధ్యక్షుడు..

తెలంగాణలో తెలుగు దేశం పార్టీకి అధ్యక్షులు అచ్చిరావడం లేదు. అధ్యక్ష బాధ్యతలు అప్పగించగానే.. కొన్ని రోజులు పనిచేసి తర్వాత అధికార బీఆర్ఎస్‌లో చేరిపోయారు. ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎల్.రమణ, కాసాని జ్ఞానేశ్వర్ తదితరులు టీడీపీ అధ్యక్షులయ్యాక పార్టీని వీడారు. ప్రస్తుతం ఏపీలో పార్టీ పుంజుకున్న నేపథ్యంలో తెలంగాణలోనూ పార్టీని మళ్లీ ట్రాక్‌లోకి తెచ్చేందుకు చంద్రబాబు యత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే.. పార్టీకి కొత్త అధ్యక్షుడిని ఎన్నుకోవటం.. వచ్చే స్థానిక సంస్థల్లో పోటీ చేయటం, రాష్ట్రవ్యాప్తంగా సభ్యత్వ నమోదు అంశాలపై.. దృష్టిపెట్టారు. ఈ క్రమంలో శనివారం నిర్వహించిన పార్టీ సమావేశంలో నేతలకు కీలక సూచనలు చేశారు.

**బాబుకు ఘన స్వాగతం..**

ఏపీ ఎన్నికల తర్వాత సీఎం హోదాలో తెలంగాణకు వచ్చిన చంద్రబాబుకు.. ఘన స్వాగతం లభించింది. బేగంపేట విమానాశ్రయం నుంచి తన నివాసం వరకు బైక్ ర్యాలీతో తెలుగు తమ్ముళ్లు స్వాగతం పలికారు. గతంలో టీడీపీలో పని చేసి.. ప్రస్తుతం ఎమ్మెల్యేలుగా ఉన్న కాంగ్రెస్ నేతలు కూడా ఆయనను వ్యక్తిగతంగా వెళ్లి కలవటం గమనార్హం. దీంతో తెలంగాణలో పార్టీ బలోపేతానికి ఇదే అనువైన సమయంగా చంద్రబాబు భావిస్తున్నారు. పార్టీని బలోపేతం చేసేందుకు పావులు కదుపుతున్నారు. ఈ క్రమంలోనే.. శనివారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ నాయకులతో కీలక సమావేశం నిర్వహించారు. జిల్లాల వారీగా సభ్యత్వ నమోదు, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ, బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ కమిటీలు వేయడంపై నేతలకు సమావేశంలో చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

స్థానిక సంస్థల ఎన్నికల బరిలో..

ఇదిలా ఉంటే.. త్వరలో రాష్ట్రంలో నిర్వహించే స్థానిక సంస్థల ఎన్నికల బరిలో టీడీపీ అభ్యర్థులను నిలపాలని చంద్రబాబు భావిస్తున్నారు. ఈ క్రమంలో ముందుగా పార్టీ అధ్యక్షుడిని ఎన్నుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే.. కొత్త అధ్యక్షున్ని ఎంపిక చేయాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. అయితే.. టీటీడీపీ అధ్యక్షుడి బరిలో సీనియర్ నేతలు అరవింద్ కుమార్‌గౌడ్, బక్కని నరసింహులు, సామా భూపాల్‌రెడ్డి, నందమూరి సుహాసిని, కాట్రగడ్డ ప్రసూన ఉన్నట్లు తెలుస్తోంది.

**కోడలికే ఛాన్స్?**

ఇదిలా ఉంటే తెలంగాణ పార్టీ పగ్గాలను తన కోడలికే ఇస్తారని సోషల్ మీడియాలో చాలా రోజులుగా ప్రచారం జరుగుతోంది. బాబు అరెస్టయిన సమయంలో ఏపీలో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపిన ఆయన కోడలు నారా బ్రాహ్మణికే తెలంగాణ పార్టీ పగ్గాలు అప్పజెబుతారని తెగ ప్రచారం జరిగింది. అయితే.. నిజానికి అధ్యక్ష బరిలో ఉన్నది.. బాబుకు కోడలి వరస అయ్యే నందమూరి సుహాసినికి పార్టీ అధ్యక్షురాలి బాధ్యతలు అప్పజెప్పే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

## 30 వేల ఉద్యోగాల కథ ఉన్నట్టే.. సీతారామ ప్రాజెక్టు కథ కూడా ఉంది..

మొదటి పేజి తరువాయి

30 వేల ఉద్యోగాల కథ ఎట్ల ఉన్నదో.. సీతారామ ప్రాజెక్టు కథ కూడా అట్లనే ఉందని హరీశ్‌రావు పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్టు బీఆర్ఎస్ హయాంలోనే 90 శాతం పూర్తయింది.. కానీ మేమే ఈ ప్రాజెక్టును పూర్తి చేసినట్లు కాంగ్రెస్ నేతలు కటింగ్ ఇస్తున్నారంటూ హరీశ్‌రావు మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఈ ప్రభుత్వంలో మంత్రులు సీతారామ ప్రాజెక్టు ప్రారంభోత్సవం కోసం సన్నాహక సమావేశాల పేరు మీద నెత్తిమీద నీళ్లు చల్లుకుంటూ పోటీలు పడుతున్నారు. ఒక మంత్రి మొదటి పంపు హౌజ్ బటన్ నొక్కి నీళ్లు నెత్తిమీద చల్లుకొని భూమికి దండం పెట్టిండు. వెంటనే ఇంకో మంత్రి వెళ్లి తన కంటే ముందు క్రెడిట్ కొట్టేయాలని ట్రాక్టర్ నడుపుతూ వెళ్లి ఇది నేనే చేస్తున్నట్టు నటించారు. నేను కదా నీటి పారుదల మంత్రిని అని చెప్పి.. ఆయన కూడా నిన్న వెళ్లి కట్కా ఒత్తి ఇది నా సొంతమని చెప్పకనే చెప్పారు. ఈ ముగ్గురు మంత్రులు క్రెడిట్‌కు పోయారు. ఇక 15న ముఖ్యమంత్రి వెళ్తారట అని హరీశ్‌రావు విమర్శించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అపసోపాలు పడుతుంది..

రాష్ట్రంలో సీతారామ ఎత్తిపోతల పథకాన్ని.. కేసీఆర్ తన ఇష్టమైన ప్రాజెక్టుగా రూపొందించారు. కేసీఆర్ హయాంలో నిర్మించిన ప్రాజెక్టుపై క్రెడిట్ కొట్టేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అపసోపాలు పడుతుంది. పదేండ్లలో బీఆర్ఎస్ చేసిన కృషి, సాధించిన గొప్ప విజయాలను తమ విజయాలుగా చెప్పుకునేందుకు కాంగ్రెస్ సర్కార్ ఫీట్లు పడుతుంది. ఖమ్మం జిల్లా కరువు బాధలు తీర్చాలని సీతారామ ప్రాజెక్టు నిర్మాణానికి కేసీఆర్ సంకల్పించారు. పవిత్రమైన ఈ ప్రాజెక్టుకు సాక్షాత్తు సీతారామచంద్రుల పేరే ఉండాలని వారి పేరు నామకరణం చేసి శరవేగంగా పూర్తి చేశారు అని హరీశ్‌రావు గుర్తు చేశారు.

**కాంగ్రెసోళ్లను చూస్తుంటే పక్కా పరాన్నజీవులు అనిపిస్తుంది**

సీతారామ ప్రాజెక్టుపై కాంగ్రెస్ నేతలు కోర్టుల్లో అనేక కేసులు వేసి అడ్డంకులు సృష్టించేందుకు ప్రయత్నం చేసినప్పటికీ, ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించుకుంటూ వేగంగా నిర్మించే ప్రయత్నం చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం. ప్రభుత్వం మారడంతో ఆ ప్రాజెక్టును ప్రారంభించే అవకాశం కాంగ్రెస్ సర్కార్‌కు దక్కింది. రిబ్బన్ కంటిగ్ అవకాశం వచ్చిందని చెప్పి ప్రాజెక్టే తాము కట్టినట్టు కటింగ్ ఇస్తే ప్రజలు నవ్వుకుంటారు. ఇతరుల ఘనత తమ ఘనతగా చెప్పుకునే వారిని పరన్నాజీవులు అంటారు. ఇవాళ కాంగ్రెసోళ్లను చూస్తుంటే పక్కా పరాన్నజీవులు అనిపిస్తుంది. ఒక ప్రాజెక్టు కట్టాలంటే సర్వే, డీపీఆర్, భూసేకరణ, టెండర్ల ప్రక్రియ, నిధులు సమకూర్చాలి.. ఇలా ఎన్నో దశలు పూర్తి కావాలి. ఇవన్నీ పూర్తి కావాలంటే కనీసం కొన్ని సంవత్సరాలు పడుతుంది. మరి ఏడెనిమిది నెలల్లోనే ఇన్ని దశలు దాటి మీరు కట్టేశారా..? డీపీఆర్, సర్వేలు, టెండర్లు, భూసేకరణ, పంపులు, మోటార్లు బిగించి ప్రారంభిస్తున్నారా..? మిమ్మల్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు అని హరీశ్‌రావు మండిపడ్డారు.

నిజాలు చెప్పే ధైర్యం కాంగ్రెస్ మంత్రులకు లేదు..

30 వేల ఉద్యోగాల కథ ఎట్ల ఉన్నదో సీతారామ ప్రాజెక్టు కథ కూడా అట్లనే ఉన్నది. బీఆర్ఎస్ హయాంలో నోటిఫికేషన్లు ఇచ్చి, పరీక్షలు నిర్వహించి, ఫిజికల్, మెడికల్ టెస్టులు చేసి ఫలితాలు విడుదల చేశాం. ఎన్నికల కోడ్, కోర్టు కేసులు, సాంకేతిక కారణాల వల్ల అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఆగిపోయాయి. కానీ ఇవాళ అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇచ్చే అవకాశం ఇస్తే 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని చెబుతున్నారు. అయితే సీతారామ ప్రాజెక్టు 90 శాతం బీఆర్ఎస్ చేసిందని నిజాలు చెప్పే ధైర్యం కాంగ్రెస్ మంత్రులకు లేదు. కానీ ఆ ధైర్యం కేసీఆర్‌కు ఉండే. నిండు శాసనసభలో సీఎం హోదాలో కేసీఆర్ మాట్లాడుతూ.. రాజీవ్ ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, 108 అంబులెన్స్‌లు.. రాజశేఖర్ రెడ్డి హయాంలో వచ్చిన వీటన్నింటిని యథావిధిగా కొనసాగిస్తామని ధైర్యంగా చెప్పిండు. సంస్కారం ఉన్న నాయకుడు కాబట్టి కేసీఆర్ బహిరంగంగా ప్రకటించారు. కానీ మీ సంస్కారం ఏంటి.. పాఠ్య పుస్తకాల్లో కేసీఆర్ పేరు, ఫొటో ఉన్నదని చెప్పి పేపర్లు చింపి తమ పేర్లను అతికించుకున్న చరిత్ర రేవంత్ రెడ్డిది. తమ హయాంలో పూర్తి చేసిన ఫ్లై ఓవర్లను, ప్రాజెక్టులను మాత్రమే ప్రారంభిస్తున్నారు. తమ హయాంలో ఆర్డర్లు ఇచ్చిన బస్సులకు జెండాలు ఊపుతున్నారు. కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తూ కాంగ్రెస్ నేతలు కాలం గడుపుతున్నారని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## గల్లా జయదేవ్ పొలిటికల్ రీఎంట్రీ.. కీలక పదవి కొట్టేస్తున్నారుగా ..!

అమరావతి : కొన్ని అనివార్య కారణాలతో రాకీయాల నుంచి తప్పుకున్న మాజీ ఎంపీ,ప్రముఖ పారిశ్రామికవేత్త గల్ల జయదేవ్ రీఎంట్రీ కోసం తహతహలాడుతున్నారా అంటే అవుననే అంటున్నారు టీడీపీ వర్గాలు. తెలుగుదేశం పార్టీ తరపున రెండుసార్లు గుంటూరు ఎంపీగా గెలిచిన ఆయన రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. అత్యంత సంపన్నఎంపీల్లో ఒకరుగా ఉండటమే కాకుండా గుంటూరు అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు. అయితే కొన్ని అనివార్య కారణాల వలన రాజకీయాల నుంచి పూర్తిగా తప్పుకుని కేవలం వ్యాపారంపై దృష్టి పెట్టిన జయదేవ్ ఇప్పుడు మళ్ళీ రాజకీయాలపై మనసు లాగుతున్నట్లు తెలుస్తోంది. తెలుగుదేశం పార్టీ ఏపీలో అధికారంలో ఉంది. అలాగే కేంద్రంలోని ఎన్‌డిఏలో కీలక భాగస్వామిగా కూడా టీడీపీ కొనసాగుతోంది. రాజకీయాల్లో మళ్ళీ సత్తా చాటాలంటే ఇదే సరైన సమయం అని జయదేవ్ తన అనుచరుల వద్ద ప్రస్తావించినట్లు తెలుస్తోంది. అందుకే పొలిటికల్ రీఎంట్రీపై ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. మాజీమంత్రి అరుణకుమారి కుమారుడు ఈ జయదేవ్.స్వాతంత్ర్య సమరయోధుడు రాజగోపాలనాయుడు మనువడే గల్లా జయదేవ్. ప్రముఖ టాలీవుడ్ హీరో మహేష్‌బాబుకి బావ. గల్లా జయదేవ్ తెలుగుదేశం పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి ఆ పార్టీ అభ్యర్థిగా గుంటూరు నుండి పోటీ చేసి రెండు సార్లు ఎంపీగా ఎన్నికయ్యారు.తండ్రి గల్లా రామచంద్ర నాయుడు కూడా ప్రముఖ వ్యాపారవేత్త. తిరుపతి సమీపంలోని రేణిగుంట మండలం, కరకంబాడి దగ్గర అమరరాజా బ్యాటరీస్ అనే సంస్థ స్థాపించారు. ప్రస్తుతం ఆ కంపెనీ వ్యవహారాలను జయదేవ్ చూస్తున్నారు. వైసీపీ హయాంలో ప్రభుత్వంతో ఏర్పడిన వివాదంతో ఆయన తన పరిశ్రమను తెలంగాణకు మార్చుకున్నారు. అప్పటినుంచి అక్కడే అమర రాజా బ్యాటరీస్ ఉత్పత్తి జరుగుతోంది. రాజకీయంగా కొన్ని ఇబ్బందులను ఎదుర్కొన్న జయదేవ్ మనస్తాపానికి గురై 2024 జనవరి 28న రాజకీయాల నుంచి వైదొలిగారు. అప్పటినుంచి పూర్తిస్థాయి వ్యాపారవేత్తగా మారిపోయారు. రాజకీయాల నుంచి తప్పుకుని సంవత్సరం రోజులు కాకముందే ఆయన పునరాగమనం చేసేందుకు ఉవ్విళ్ళూరుతున్నారు. తన ప్రతిపాదనను చంద్రబాబు వద్ద ప్రస్తావించగా అభినందించి వెల్‌కమ్ చెప్పారట. ఏపీ రాజకీయాల్లో ఇది హాట్ టాపిక్‌గా మారిపోయింది. గల్లా జయదేవ్ రాజకీయాల్లోకి పునరాగమనం చేస్తున్న నేపథ్యంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఒక పదవిని రిజర్వ్ చేశారని టాక్ నడుస్తోంది. రెండుసార్లు ఎంపీగా పనిచేసిన జయదేవ్‌కు కేంద్రంలో మంచి పరిచయాలు ఉన్నాయి. ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి పదవిని ఆయనకు ఇస్తే బాగుటుందని, ఏపీని ఢిల్లీ స్థాయిలో రిప్రజెంట్ చేయడానికి ఆయనే సమర్థుడని చంద్రబాబు కూడా భావిస్తున్నారు. దీంతో పోస్ట్‌ను జయదేవ్‌కి కన్‌ఫామ్ చేసినట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం నడుస్తోంది. 2014-19 సమయంలో కంభంపాటి రామ్మోహన్ రావు ఆ పదవిలో ఉన్నారు. అటు జయదేవ్ కూడా తనకు ఢిల్లీ ప్రతినిధి పదవి ఇవ్వాలని చంద్రబాబును కోరుకుంటున్నారు. వ్యాపార పరంగా ఢిల్లీలోనే ఎక్కువ ఉంటున్న కారణంగా ప్రభుత్వం పనులు చేయడానికి ఎక్కువగా సమయం కేటాయించగలరని భావిస్తున్నారు. ప్రభుత్వ ప్రతినిధి పదవి అంటే ఢిల్లీలో పలుకుబడి ఉంటుంది. కేబినెట్ ర్యాంక్ ఉంటుంది.ఎన్‌డీఏలో కీలకంగా ఉన్న చంద్రబాబు ఈ సారి ఢిల్లీ నుంచి ఎక్కువ ఎక్స్ పెక్ట్ చేస్తున్నారు. రాజకీయ ప్రయోజనాల కన్నా.. సమర్థతకే ఎక్కువ ప్రయారిటీ ఇచ్చే అవకాశం ఉన్నాయంటున్నారు టీడీపీ వర్గాలు.

### హైదరాబాద్ కు కొత్త అందం... ఏమిటీ న్యూయార్క్ తరహా సెంట్రల్ పార్క్?

మొదటి పేజి తరువాయి

పెట్టు బడులే లక్ష్యంగా సాగు తోన్న ఈ తెలం గాణ సీఎం అమెరికా పర్యటన సంద ర్భంగా తాజాగా ఆయన కాలిఫోర్నియాలోని గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గూగుల్ ప్రతినిధులతో రేవంత్ రెడ్డి బృందం చర్చించింది. ఇందులో భాగంగా రాష్ట్ర అభివృద్ధి, పరిపాలనలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లను ఎలా వినియోగించుకోవాలనే అంశంగా చర్చించారు. ఇదే సమయంలో ప్రముఖ జంతు ఆరోగ్య సంస్థ జోయిటిస్ ను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం సందర్శించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు కీత్ సర్ బాగ్, అనిల్ రాఘవ్ లు ఓ గుడ్ న్యూస్ చెప్పారు. ఇందులో భాగంగా.. హైదరాబాద్ లో కేపబిలిటీ సెంటర్ ను విస్తరించి సెప్టెంబర్ నుంచి కార్యకలాపాలు ప్రారంభించాలని నిర్ణయించిందని వెల్లడించారు. ఈ సందర్భంగా... భారత్ లో తమ కంపెనీ విస్తరణకు హైదరాబాద్ అనువైన ప్రాంతమని, తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని జోయిటిస్ కంపెనీ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ కిత్ సర్ బాగ్ వెల్లడించారు. ఇదే క్రమంలో... సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఇతర ప్రతినిధుల బృందంతో కలిసి కాలిఫోర్నియాలోని స్టాన్ ఫర్డ్ వర్సిటీని సందర్శించారు. ఈ సందర్భంగా స్టాన్ ఫర్డ్ యూనివర్సిటీ బయోడిజైన్ శాటిలైట్ సెంటర్ ను తెలంగాణలో ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ సందర్భంగా స్టాన్ ఫర్డ్ బయోడిజైన్ సెంటర్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. మరోపక్క సుమారు 843 ఎకరాల్లో విస్తరించి ఉన్న న్యూయార్క్ సెంట్రల్ పార్క్ తరహాలో హైదరాబాద్ లోనూ రాజీవ్ పార్క్ ను అభివృద్ధి చేయాలని రేవంత్ రెడ్డి నిర్ణయించారు! ఈ మేరకు ఆయన అధికారులకు సూచనలు చేశారు. దీంతో... దీనికి అనువైన ప్రాంతం, అక్కడ స్థలం గురించి అధికారులు కసరత్తులు షురూ చేశారని తెలుస్తోంది. ఈ సందర్భంగా ఈ రాజీవ్ సెంట్రల్ పార్క్ ను సుమారు 4,100 ఎకరాల్లో అభివృద్ధి చేయాలని భావిస్తున్నారని తెలుస్తోంది. ఈ సమయంలో పార్క్ చుట్టూ బిలియనీర్ల నివాసాలు, కార్పొరేట్ ఆఫీసులు, ప్రముఖుల నివాసాలు ఉండేలా ప్లాన్ చేస్తున్నారు.

### అది పద్ధతి కాదు.. టీడీపీ పోటీకి రాకూడదు -బొత్స

మొదటి పేజి తరువాయి

విశేషం. నామినేషన్ దాఖలుకు రేపే ఆఖరు. అయినా టీడీపీ ఇంకా చర్చల్లోనే ఉంది. పేరు ఖరారైందని వార్తలొస్తున్నా అది అధికారికం కాదు. ఒకవేళ పోటీ చేసి ఓడిపోతే పరువు పోతుందని ఆ పార్టీ ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే వైసీపీకి చెందిన స్థానిక ప్రజా ప్రతినిధులందర్నీ క్యాంప్ లకు తరలించారు. టీడీపీ కూడా అభ్యర్థిని నిలబెడితే ఈనెల 30న పోలింగ్ జరుగుతుంది. బొత్స ఒక్కరే అభ్యర్థి అయితే మాత్రం ఎన్నిక ఏకగ్రీవం అవుతుంది. సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వచ్చిన రెండు నెలల గ్యాప్ లో జరుగుతున్న విశాఖ ఎమ్మెల్సీ ఎన్నికలు అటు అధికార పక్షం, ఇటు ప్రతిపక్షానికి ప్రతిష్టాత్మకంగా మారాయి. వాస్తవానికి ఇక్కడ వైసీపీకే క్లియర్ మెజార్టీ ఉంది. కానీ స్థానిక ప్రజా ప్రతినిధుల్ని తనవైపు తిప్పుకోవాలని టీడీపీ భావిస్తోంది. ఎలాగైనా ఆ స్థానం కైవసం చేసుకోవాలనుకుంటోంది. సీనియర్ నేత బొత్సను అభ్యర్థిగా ప్రకటించి జగన్ తెలివైన స్టెప్ వేశారు. ఆ ఎత్తుకి ఫలితం ఉంటుందో లేదో త్వరలో తేలిపోతుంది.

## రాష్ట్రంలో సాగు విస్తీర్ణం తగ్గటంపై కేటీఆర్ ఆందోళన

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల కాలంలోనే వ్యవసాయానికి ఎందుకింత గడ్డుకాలమని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ గారి పదేళ్లలో పాలన సాగుకు స్వర్ణయుగమైతే%ౌ%కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సాగు విస్తీర్ణం ఒక్కసారిగా ఎందుకు పడిపోయిందని నిలదీశారు. ఒక్క ఏడాదిలోనే 15.30 లక్షల ఎకరాల్లో సాగు విస్తీర్ణం తగ్గటం ఆగమైతున్న తెలంగాణ రైతు బతుకుకు తొలి ప్రమాద సంకేతమని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్ద కాలంలోనే దేశానికే అన్నపూర్ణగా ఎదిగిన తెలంగాణలో%ౌ%ఎనిమిది నెలల్లోనే ఎందుకింత వ్యవసాయ సంక్షోభం ఏర్పడిందో చెప్పాలన్నారు. ప్రభుత్వ అస్తవ్యస్థ విధానాల కారణంగానే ఈ పరిస్థితి వచ్చిందని కేటీఆర్ ఆరోపించారు. ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటుతున్న చేతలు మాత్రం సచివాలయం గేటు దాటటం లేదని మండిపడ్డారు. 'కాళేశ్వరం ప్రాజెక్టును వాడుకునే విజన్ లేదు. రిజర్వాయర్లు నింపే ప్రణాళిక లేదు. చెరువులకు నీళ్లు మళ్లించే తెలివి లేదు. ఒక్క మాటలో చెప్పాలంటే.. కాంగ్రెస్ పాలనలో.రైతు బతుకుకు భరోసానే లేదు' అని కేటీఆర్ అన్నారు. నిన్న వ్యవసాయానికి కరెంట్ కట్ చేశారు. నేడు రుణమాఫీలో రైతుల సంఖ్య కట్ చేశారు. సాగయ్యే భూమి విస్తీర్ణాన్ని కూడా కట్ చేసే పరిస్థితి తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ అని మభ్య పెట్టి.. పెట్టుబడి సాయన్ని ఎగ్గొట్టడం వల్లే రైతులకు ఈ అవస్థ ఏర్పడిందని కేటీఆర్ ఆరోపించారు. రైతులకు రూ.500 బోనస్ అని.. నిలువునా మోసం చేసింది ఈ కాంగ్రెస్ సర్కార్ అని మండిపడ్డారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు.. అన్నదాతల పరిస్థితి అత్యంత దయనీయంగా మారటం ఆందోళన కలిగిస్తోందన్నారు. బురద రాజకీయాలు తప్ప.. సమయానికి సాగు నీళ్లిచ్చే సోయి ఈ ముఖ్యమంత్రికి అసలే లేదన్నారు. ఎరువులు-విత్తనాల కోసం రైతులకు తిప్పలు, క్యూలైన్ లో పాసుబుక్కులు, చెప్పులు పెట్టే ఆ నాటి పరిస్థితి మళ్లీ తెచ్చారన్నారు. కొత్త రుణాల కోసం బ్యాంకుల వద్దే.. పగలూ రాత్రి తేడాలేకుండా పడిగాపులు, అప్పుల బాధతో.. అన్నదాతల ఆత్మహత్యలు చేసుకుంటారని చెప్పారు. కౌలు రైతుల బలవన్మరణాలు కూడా ఆందోళన కలిగిస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి విజన్ లేక రైతులకు మేలు చేసే నిర్ణయాలు తీసుకోలేని చేతగాని తనం కారణంగానే ఈ పరిస్థితి వచ్చిందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

### కాంగ్రెస్: భారీ ఎత్తున మార్పులు..మరి షర్మిల పరిస్థితి..?

మొదటి పేజి తరువాయి

ఈనెల 13వ తేదీన ఢిల్లీలో జరిగేటువంటి జాతీయ కాంగ్రెస్ సమావేశంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలకమైన సమావేశాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశానికి అన్ని రాష్ట్రాల పిసిసి చీఫ్ లతోపాటు ఆయా రాష్ట్రాల ఇన్చార్జులతో పాటు ఏఐసీసీ జనరల్ సెక్రటరీ ఉన్నత స్థాయి పార్టీలు కూడా హాజరుకావాలని సూచించారట. అయితే ఈసారి జరిగే కాంగ్రెస్ మీటింగ్ వెనుక చాలా కీలకమైన నిర్ణయాలతో పాటు పలు రకాల దిశా నిర్దేశాలను సైతం ఇచ్చే విధంగా ప్లాన్ చేస్తున్నారట. మరి కొన్ని నెలల్లో ఝూర?ండ్, జమ్ము కాశ్మీర్ ,హర్యానా వంటి ప్రాంతాలలో అసెంబ్లీ ఎన్నికలు సైతం రాబోతున్నాయి. అలాగే వచ్చి ఏడాది చివరిలో బీహార్ ఎన్నికలు కూడా జరగబోతున్నాయట. వీటితోపాటు మరికొన్ని రాష్ట్రాలలో పిసిసి చీఫ్ లను సైతం మార్చాల్సి ఉన్నదట. అలాగే తెలంగా,ణ ఒడిస్సా వంటి ప్రాంతాలలో కొత్త నాయకత్వాన్ని తీసుకువచ్చేలా ప్లాన్ చేస్తున్నారట. రాబోయే రోజుల్లో కాంగ్రెస్పార్టీ బలం పుంజుకోవాలని భావిస్తోంది. అలాగే కాంగ్రెస్పార్టీ ఏఏ రాష్ట్రాలలో ఎవరెవరితో పొత్తులు పెట్టుకోవాలనే నిర్ణయాలను కూడా తీసుకోబోతున్నారట. ఇప్పటికే ఇండియా కూటమి పక్షాలతో కాంగ్రెస్ పొత్తులు ఉన్నట్లుగా ప్రకటించింది. అలాగా లేని రాష్ట్రాలలో కూడా కాంగ్రెస్పార్టీ అనుసరించే విధానం ఎలా ఉంటుందో చూడాలి. ప్ర ఏపీ స్తుతంవిషయానికి వస్తే ఏపీలో రాబోతున్న ఐదేళ్లలో పార్టీ బలోపేతం కావడం పైన ఒక చర్చ కూడా కొనసాగే అవకాశం ఉన్నదట. జనవరిలో ఏపీ పీసీసీ చీఫ్గా షర్మిల అని నియమించారు. అయితే ఈమె అనుకున్నంత స్థాయిలో ఫలితాలను రాబట్టుకోలేకపోయింది. కేవలం జగన్ ఓడించడానికి మాత్రమే కాంగ్రెస్పార్టీ ఈ ఎన్నికలకు ఉపయోగపడిందని సమాచారం. కాంగ్రెస్ లో కూడా ఇప్పటికే చాలామంది సీనియర్ లీడర్లు ఉన్నారు.. వీరంతా కూడా షర్మిలని కలుపుకొని పోలేదని వాదన కూడా వినిపిస్తోంది. మరి ఇలాంటి అసంతృప్తులపై పిసిసి చీఫ్ గా షర్మిలను ఎన్నుకునేలా చేస్తారా లేదా అనే విషయం తెలియాల్సి ఉన్నది.

## మహనీయుల చరిత్రను తెరమరుగు చేసే ప్రయత్నం చేసింది

మొదటి పేజి తరువాయి

ఆయన ఎప్పుడూ శ్యాంపిట్రోడా భాషనే మాట్లాడుతారని, చైనా చెప్పినట్లు నడుచుకుంటారని విమర్శించారు. కరీంనగర్‌లో యువమోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... జాతీయ పతాకాన్ని సగౌరవంగా ప్రతి ఇంటిపై ఎగరవేయాలని... తద్వారా భారత జాతి ఐక్యతను ప్రదర్శించాలని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. మహనీయుల త్యాగాలను మనం స్మరించుకోవాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. నెహ్రూ కుటుంబానికి లాభం జరిగేలా... నెహ్రూ కుటుంబం భజన చేయడమే లక్ష్యంగా దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ నడిచిందన్నారు. మహనీయుల చరిత్రను తెరమరుగు చేసే ప్రయత్నం చేసిందని ఆరోపించారు. కానీ మహనీయుల చరిత్ర తరతరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. వర్గాల పేరుతో, మతాల పేరుతో, ప్రాంతాల పేరుతో ఈ దేశాన్ని చీల్చింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. మైనార్టీ సంతుష్టీకరణ విధానాలతో దేశాన్ని చీల్చిందని మండిపడ్డారు. నెహ్రూ అరాచకం వల్ల... అనాలోచిత విధానం వల్ల ఆ రోజు లక్షలాదిమంది ప్రాణాలు కోల్పోగా, కోట్లాది మంది నిరాశ్రయులయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్ స్ఫూర్తితో నరేంద్రమోదీ పాలన కొనసాగుతోందన్నారు. దానికి నిలువెత్తు నిదర్శనం 370 ఆర్టికల్ రద్దు అని వెల్లడించారు.

# అసంబద్ధ పని సర్దుబాటు ఆపండి: ఎస్టీయు నాయకులు..

నంబులపూలకుంట,(**శుభోదయం న్యూస్** ): ఉద్యోగ సంఘాల సూచనలను పెడచెవిన పెడుతూ ప్రభుత్వం చేపడుతున్న అసంబద్ధ పని సర్దుబాటు పక్రియను వెంటనే ఆపాలని ఎస్టియు జిల్లా అధ్యక్షుడు హరి ప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఫ్యాప్టో సంఘం పిలుపుమేరకు అసంబద్ధ పని సర్దుబాటును బాయ్కాట్ చేయడం జరిగిందని తెలిపారు. సంఘాల సూచనలు సలహాలు తీసుకోకుండా 117 జీవోను రద్దు చేయమని ఒకవైపు కోరుతుంటే, అదే జీవోను ముందు పెడుతూ పని సర్దుబాటుకు పూనుకోవడం హాస్యాస్పదమన్నారు. జిఓ 117 మరియు 128 ద్వారా కాకుండా, వాటిని రద్దుచేసి 2020లో విడుదల చేసిన జిఓ 53 ప్రకారం పని సర్దుబాటు చేయాలని,పని సర్దుబాటు ప్రక్రియలో సీనియర్ ఉపాధ్యాయులకు విల్లింగ్ అవకాశం కల్పించాలని, సీనియార్టీని లెక్కించినప్పుడు ప్యానల్ నంబర్ లేదా ర్యాంకులను పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.పని సర్దుబాటు ప్రక్రియ మండల, డివిజన్ స్థాయి వరకే పరిమితం చేయాలని, ఉపాధ్యాయుని స్వంత మేనేజ్మెంట్లో గల ఖాళీలలో భర్తీ చేసిన తర్వాతనే ఇతర మేనేజ్మెంట్లలో నియమించాలని తెలిపారు.70% పైబడి అంగవైకల్యం కలిగిన ఉపాధ్యాయులను, 2025 ఏప్రిల్ 30లోపు పదవీ విరమణ చేయు ఉపాధ్యాయులను పని సర్దుబాటు నుండి మినహాయించాలని డిమాండ్ చేశారు.ప్రైమరీ స్కూల్ హెడ్మాష్టర్ పోస్టులను విద్యార్థుల సంఖ్యతో నిమిత్తం లేకుండా కొనసాగించాలని,6 నుండి 10 తరగతులు 10 సెక్షన్లు దాటిన సందర్భంలో 2వ హిందీ, 2వ పిఎస్ పోస్టులను కేటాయించాలని ప్రాథమికోన్నత పాఠశాలల్లో జిఓ 60 మేరకు స్కూల్ అసిస్టెంట్ పోస్టులను కేటాయించాల తెలిపారు. సర్దుబాటు ప్రక్రియను మండల స్థాయిలో మాన్యువల్ గా నిర్వహించాలని, అవసరాన్ని బట్టి మాత్రమే మిగులు నిర్ణయింది సర్దుబాటు ప్రక్రియ చేయాలని డిమాండ్ చేశారు.స్టడీ లీవ్, మెటర్నిది లీవు తదితర దీర్ఘకాల సెలవులో ఉన్న ఉపాధ్యాయులు ఉన్న చోట పని సర్దుబాటు నుండి మినహాయింపు నివ్వాలని, విద్యార్థుల సంఖ్య ఆధారంగా మాత్రమే ఎస్ఏ (పిఇ), పిఇటిలను అదే మండలంలో పని సర్దుబాటు చేయాలని డిమాండ్ చేశారు. పని సర్దుబాటు ప్రక్రియ తక్షణం ఆపి ఉపాధ్యాయ సంఘాలతో భౌతిక సమావేశం నిర్వహించిన తర్వాతనే పనిసర్దుబాటు చేయాలని లేనియెడల ఫ్యాప్టో పక్షాన ఉద్యమానికి సిద్ధమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా కౌన్సిలర్ రమణనాయక్, మురళీ, శివయ్య, షరీఫ్, షఫీ, ముషీర్ అహమ్మద్, వెంకటరమణారెడ్డి, రమణయ్య, రహీం, వెంకట్రామిరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రామ్మోహన్, లాలూసాబ్ తదితరులు పాల్గొన్నారు.



## బెల్ట్ షాపులు తొలగించండి మహాప్రభో....?

### పోలీసులను వేడుకుంటున్న మహిళలు



ప్రకాశం జిల్లా బ్యూరో,(**శుభోదయం న్యూస్** ): వరికుంటపాడు మండలం విరువూరు గ్రామంలో నిర్వహిస్తున్న నాలుగు అక్రమ (అక్రమ మద్యం) బెల్ట్ షాపుల వల్ల మందుబాబులు సాయంత్రానికల్లా మత్తుతో చిందులేస్తూ వివాదాలకు కారణమవుతున్నారని గ్రామంలోని మహిళలు పెద్ద ఎత్తున మండల కేంద్రం వరికుంటపాడు లోని పోలీస్ స్టేషన్ కు వెళ్లి సబ్ ఇన్స్పెక్టర్ కె తిరుపతయ్యకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ బెల్ట్ షాపుల వల్ల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నాయని, ముఖ్యంగా యువకులు మద్యానికి మత్తు పదార్థాలకు ఆకర్షితులై ఆరోగ్యాలు పాడు చేసుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వరికుంటపాడు ఎస్సై మాట్లాడుతూ బెల్ట్ షాపులపై నిఘా పెంచి అక్రమ మద్యం వ్యాపారాన్ని అరికడతామని అన్నారు.

## ఎం.పీ.డీ.ఓ కార్యాలయంలో సర్పంచులకు శిక్షణా తరగతులు..

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీపీ ఈటె రాము...





నంబులపూలకుంట,(**శుభోదయం న్యూస్** ): మండల కేంద్రంలోని ఎం.పి.డి.ఓ కార్యాలయంలో సోమవారం సమావేశ మందిరంలో సర్పంచులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో మండల ఎం.పి.పి ఈటెరాము ముఖ్యఅతిథిగా హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా పంచాయితీలలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై, విధి, విధానాలపై పలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం పంచాయితీ కార్యదర్శులు, సర్పంచులు, అధికారులతో కలిసి పంచాయితీల అభివృద్ధికి పాటుపడలంటూ ప్రతిజ్ఞ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డీ మనోహర్, వివిధ పంచాయితీలు సర్పంచులు అంజినమ్మ, ఈటెరాధ, దిల్షాద్, సరిత, భారతమ్మ, లక్ష్మీప్రసన్న, చంద్రకళ, రామాంజులురెడ్డి, వెంకటేష్, నాగమునీశ్వరణాయుడు, శ్రీహరి, విష్ణుమూర్తి, పంచాయితీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

## సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణా తరగతులు నిర్వహించిన ఎంపీడీవో



ప్రకాశం జిల్లా బ్యూరో,(**శుభోదయం న్యూస్** ): వరికుంటపాడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకట కృష్ణ కుమారి ఆధ్వర్యంలో మండలంలోని సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు, వీధిలైట్లు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరికుంటపాడు జడ్పిటిసి రావిళ్ల నాగేంద్ర ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ అధికారులు మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ పంచాయతీల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంటి ఉచిత కంటి పరీక్షలు



యాడికి,(**శుభోదయం న్యూస్** ): పట్టణం లోని శాంతినగర్ కాలనీలో గల సీ.యస్.ఐ. పాఠశాలలో సోమవారం తాడిపత్రి డివిజన్ జి.పి.యం.వో.వో మధుసూదనరాజు జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లాసివిల్ సర్జన్ డాక్టర్ సైదన్న ఆదేశాల మేరకు విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. 16మంది విద్యార్థినీ , విద్యార్థులలో నలుగురు విద్యార్థులకు కంటి అద్దాలు అవసరం ఉన్నట్లు గుర్తించారు. వారికి త్వరలో ఉచితంగా కంటి అద్దాలు అంద చేస్తామన్నారు. కంటి పరీక్షల అనంతరం మందులు అవసరమయిన పిల్లలకి 10 మందికి కంటి మందులు ఉచితంగా అందచేశారు. ఈకార్య క్రమం లో ప్రధానోపాధ్యాయు లు బి.జయ ప్రసాద్ పాల్గొనడం జరిగింది.

## బంగారు పతకాలను సాధించిన శ్రీ సాయి హై స్కూల్ విద్యార్థులు




సిద్ధవటం,(**శుభోదయం న్యూస్** ): సిద్ధవటం సాయి హై స్కూల్ విద్యార్థులు టెంపుల్ ఆఫ్ అకాడమీ ఆధ్వర్యంలో తిరుపతిలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ ఓపెన్ సౌత్ జోన్ ఛాంపియన్ 2024 సంవత్సరం కరాటి పోటీలలో సిద్ధవటం శ్రీ సాయి హై స్కూల్ విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయిలో నిర్వహించిన కరాటి పోటీల్లో ఆరు మంది బంగారు పతకాలను సాధించినట్లు కరెస్పాండెంట్ పోలు వెంకటసుబ్బయ్య హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటి మాస్టర్ కృష్ణ ఆధ్వర్యంలో శిక్షణ తీసుకున్నారని ఈ బహుమతులను టెంపుల్ ఆఫ్ స్పోర్ట్స్ అకాడమీ అధ్యక్షురాలు శ్రీమతి గీత గారు, జనరల్ సెక్రెటరీ విజయ భాస్కర్ రెడ్డి చేతుల మీదుగా బంగారు పథకాలు మా విద్యార్థులు అందుకున్నారని పోటీలలో పాల్గొన్న విద్యార్థులను ప్రిన్సిపల్ రేవతి దేవి మరియు పాఠశాల సిబ్బంది అభినందించామని అన్నారు పట్టుదల కృషి ఉంటే విద్యార్థులు ఎంతో ఉన్నతమైన స్థాయికి ఎదుగుతారని ఆయన అన్నారు విద్యార్థుల నైపుణ్యత వెలికి తీయడానికి ఎన్నో మార్గాలు ఉన్నాయని ఆయన అన్నారు. సిద్ధవటం గ్రామానికి చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థి షేక్ ముస్తఫా జావిద్ టైక్వాన్. పుమాస్ గేమ్స్ లో బంగారు బతకాన్ని. సిల్వర్ పథకాన్ని సాధించారు.

## వడ్డెర ఆత్మీయ సదస్సులో పాల్గొన్న మంత్రి డోల



టంగుటూరు, (**శుభోదయం న్యూస్** ): సింగరాయకొండ మండలం కలికివాయ గ్రామంలో వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆత్మీయ సమ్మేళన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ శ్రీ డోల బాల వీరాంజనేయ స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి పాలనలో నిర్మాణరంగం కుదేలైందని ఉచిత ఇసుక రద్దుచేసి భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లేకుండా చేశారని మండిపడ్డారు. అదేవిధంగా భవననిర్మాణ కార్మికుల సంక్షేమ నిధులను సైతం దారి మళ్లించిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి కి దక్కుతుందని ఎద్దేవ చేశారు. తమ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నెలలోనే ఉచిత ఇసుక పాలసీ తెచ్చామని గుర్తు చేశారు. భవన నిర్మాణ కార్మికులకు కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి దామచర్ల సత్య మరియు భవననిర్మాణ కార్మికుల సంఘం నాయకులు పార్టీ శ్రేణులు పాల్గొన్నాయి.

## బెల్ట్ షాపులు పై పంజా విసిరిన సబ్ ఇన్స్పెక్టర్ కే తిరుపతయ్య



ప్రకాశం జిల్లా బ్యూరో,(**శుభోదయం న్యూస్** ): వరికుంటపాడు మండలంలోని పలు గ్రామాల్లో అనధికారికంగా నిర్వహిస్తున్న బెల్టు షాపులపై సోమవారం వరికుంటపాడు సబ్ ఇన్స్పెక్టర్ కే తిరుపతయ్య ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మండల పరిధిలోని విరువూరు, కోట వద్దిపల్లి లో ఆయన తన సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో ఎవరైనా అక్రమ మద్యం, మత్తు పదార్థాలు కలిగి ఉంటే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. గ్రామాల్లో ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే తనకు సమాచారం ఇవ్వాలని అన్నారు.

## గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది

### కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి



కావలి,(**శుభోదయం న్యూస్** ): బోగోలుమండలం మంగమూరులో శ్రీ పోతురాజుసహిత పోలేరమ్మతల్లి గ్రామోత్సవంసందర్భంగా సోమవారంనిర్వహించిన రాష్ట్రస్థాయి ఒంగోలుజాతిఎద్దుల బండలాగుడుపోటీలను కావలిశాసనసభ్యులు దగుమాటివెంకటకృష్ణారెడ్డిజెండా ఊపిప్రారంభించాడు. స్థానిక తెలుగుదేశం నాయకులుఎన్నాబత్తినవెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, మల్లికార్జున ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో ఎమ్మెల్యేపాల్గొని ప్రేక్షకులను ఉత్సాహపరిచాడు. ఈసందర్భంగాఆయనమాట్లాడుతూ అంతరించిపోతున్నగ్రామీణ క్రీడలనుప్రోత్సహిస్తూ గ్రామంలోని రైతులు ప్రజలందరితోకలిసిపండుగ వాతావరణంలో ఇలాంటి పోటీలు నిర్వహించడంచాలా ఆనందాన్ని కలిగిస్తాయన్నారు. అనంతరం ఆయనగ్రామదేవత పోలేరమ్మని దర్శించుకున్నాడు. పైకార్యక్రమంలో బోగోలుమండల తెలుగు దేశంపార్టీ కన్వీనర్ మాలెపాటినాగేశ్వరరావు, కావలిపట్టణ బిజెపిఅధ్యక్షుడు కుట్టుబోయిన బ్రహ్మానందం, స్థానిక తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.







## గిరిజన మహిళ గుడిసెను తగులబెట్టించిన వైసీపీ నాయకుడు...





స్టేట్ బ్యూరో,(**శుభోదయం న్యూస్** ): నూజెండ్ల మండలం ఉప్పలపాడు ఎస్టి యానాది కాలనీకి చెందిన గిరిజన మహిళ మేకల కోటమ్మ టిడిపికి ఓటు వేసిందని కక్ష కట్టిన వైసిపి నాయకుడు నక్క నాగిరెడ్డి ఆమెను హతమార్చేందుకు పథకం వేసి ఆ కాలనీలోని వైసిపి వర్గీయులైన ఇల్లా హనుమంతరావు, రామకోటయ్య, వీరాంజి, రాజయ్య మరికొందరైన తన మనుషులతో గుడిసెలో నిద్రిస్తున్న మేకల కోటమ్మను చంపేందుకు గుడిసె తగుల పెట్టించి దారుణానికి ఒడిగెట్టాడు. మంటలు వ్యాపించడంతో మేకల కోటమ్మ, కుటుంబ సభ్యులు తప్పించుకొని ప్రమాదం నుండి బయటపడ్డారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో తాము టిడిపికి ఓటు వేశామని కక్ష కట్టి నాగిరెడ్డి తనను చంపేందుకు గుడిసె తగలబెట్టించడమే కాక సోమవారం ఉదయం తన వద్దకు నాగిరెడ్డి వచ్చి షార్ట్ సర్క్యూట్తో నీ గుడిసె తగలబడిందని బుకాయిస్తూ బెదిరించాడని బాధితురాలు కోటమ్మ ఆవేదన వ్యక్తం చేస్తుంది. తనను హత్య చేసేందుకు ప్రయత్నించి, గుడిసెను తగలబెట్టించిన వైసిపి నాయకుడు నక్క నాగిరెడ్డి పై చర్యలు తీసుకోవాలని ఆమె కోరుతుంది.

## ఘనంగా ఎస్ ఆర్ రంగనాథన్ జయంతోత్సవం!



టంగుటూరు,(**శుభోదయం న్యూస్** ): గ్రంథాలయ పితామహుడు ఎస్ ఆర్ రంగనాథన్ జయంతోత్సవం స్థానిక గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తదనంతరం ఆజాధిక అమృత్ మహోత్సవ్ హర్ ఘర్ తిరంగ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. విద్యార్థినీ విద్యార్థులచే జాతీయ పతాక ప్రదర్శన ప్రతిజ్ఞ గావించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వహకులు గుమ్మడి వర్ధన్ రాజు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా ఆర్యవైశ్య యువజన విభాగంలో కీలక పదవులు సాధించిన కొలిపర్తి, మెంటా, కోట






ప్రకాశం జిల్లా బ్యూరో, (**శుభోదయం న్యూస్** ): ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య యువజన విభాగంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షులుగా కొలిపర్తి మారుతీ రావు, ఉపాధ్యక్షులుగా మెంటా నరసింహారావు, కార్యదర్శిగా కోటా సురేష్ బాబు లు కీలక పదవులు సాధించారు. ఆదివారం జరిగిన జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారంలో వారు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశు ్యల అభివృద్ధికి, ఆర్యవైశ్య పేద కుటుంబాల అభివృద్ధికి కృషి చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కనిగిరి ఆర్య వైశ్యులు, పామూరు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.




## నూతన తహసిల్దార్ ను కలిసిన యాడికి మండల టిడిపి నాయకులు



యాడికి, (**శుభోదయం న్యూస్** ): మండలంలో నూతన తహసిల్దార్ గా నియమితులైన ప్రతాపరెడ్డి ని యాడికి మండల టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవిన్యూ సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజలను ఆఫీసుల చుట్టూ తిప్పకుండా వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. తహసిల్దార్ మాట్లాడుతూ న్యాయమైన, సమస్యలు లేని వాటిని వెంటనే పరిష్కరించే బాధ్యత మాపై ఉందన్నారు. త్వరలో యాడికి మండల పరిధిలో రెవిన్యూ గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తామన్నారు. ఈ సదస్సులలో గ్రామాల్లోని భూ సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. రెవిన్యూ సదస్సులకు గ్రామ ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా తాసిల్దార్ టిడిపి నాయకులతో అన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, రూపునేని రాజశేఖర్, దడియాల ఆది, బొట్టు శేఖర్, మధురాజు, చంద్రశేఖర్ రెడ్డి, రంగస్వామి, రామకృష్ణ, పూల తోట చంద్ర తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి దుర్మరణం



రెంటచింతల,(**శుభోదయం న్యూస్** ): ఆర్టీసీ అద్దె బస్సు ఢీకొని వ్యక్తి దుర్మరణం చెందిన ఘటన మండల పరిధిలోని పాల్వాయి జంక్షన్ సమీపంలో సోమవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. మాచర్ల నుంచి గుంటూరు వైపు వెళుతున్న 2455 నెంబర్ గల బస్సు పాలువాయి జంక్షన్ చేరుకుంటుండగా పాల్వాయి లోని బంధువుల ఇంటి నుంచి స్వగ్రామం మంచికల్లు వైపు మోటార్ సైకిల్ పై బయలుదేరిన దేరంగుల మహేష్ (32) ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు తాపీ పని మేస్త్రి గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మృతునికి భార్య వెంకటలక్ష్మి,ఇద్దరు సంతానం. ప్రమాదం జరిగిన వెంటనే బస్సు డ్రైవర్ రవీంద్రబాబు స్థానిక పోలీస్ స్టేషన్లో లొంగిపోయాడు.కాగా భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ప్రమాద ఘటనపై దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గురజాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# సమస్య విన్నారు.. సాయం చేశారు

### శిశువు ఆరోగ్య యంత్రం కొనుగోలుకు టీడీపీ నేతల నగదు విరాళం



రెంటచింతల, **(శుభోదయం న్యూస్ ):** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలను వైద్యుల ద్వారా తెలుసుకున్న స్థానిక టీడీపీ నేతలు స్పందించి ఆసుపత్రి అభివృద్ధికి తక్షణ సాయంగా శిశువులకు సంబంధించిన బేబీ వార్మర్ కొనుగోలుకు రూ. 30 వేల నగదు విరాళం వైద్యులకు అందించి దాతృత్వం చాటుకున్నారు. ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు తోడ్పడడమే గాక, నగదును ఇచ్చి సహాయ సహకారాలు అందిస్తామని చెప్పడం హర్షదాయకమని స్థానిక వైద్యులు నర్రా కృష్ణారెడ్డి,ప్రదీప్ కుమార్ పేర్కొని అభినందించారు. ఈ సందర్భంగా స్థానిక టీడీపీ నేతలు ఆదూరి శివ,ఎనిగండ్ల రమేష్, పల్లెర్ల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ ఆసుపత్రి అభివృద్ధిపై దృష్టి సారించాలని వైద్యులను కోరారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్వైజర్స్ కోటేశ్వరరావు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# సుజనా ఫౌండేషన్ ద్వారా ట్రై సైకిల్ బహుకరణ



సెంట్రల్ రిపోర్టర్,**(శుభోదయం న్యూస్ ):** విజయవాడ 42వ డివిజన్ ప్రియదర్శిని కాలనీకి చెందిన పావని అనే వికలాంగురాలికి సుజనా ఫౌండేషన్ ద్వారా సోమవారం ట్రై సైకిల్ అందజేసారు. పావని పుట్టుకతోనే వైకల్యంతో ఉందని నడవలేని పరిస్థితుల్లో ఉండటంతో ఎన్డీయే కార్యాలయాన్ని సంప్రదించి సాయం చేయాలని కొరగా ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాల మేరకు కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, సుజన ఫౌండేషన్ కోఆర్డినేటర్ వీరమాచినేని కిరణ్, పదివేల విలువ గల ట్రై సైకిల్ బహుకరించారు. సుజనా ఫౌండేషన్ ద్వారా ఎంతో మంది వికలాంగులకు చేయూతని ఇచ్చామని ఆ సంస్థ కోఆర్డినేటర్ వీరమాచనేని కిరణ్ తెలిపారు. పావని కుటుంబ సభ్యులు సుజన ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య పాల్గొన్నారు.

# ఏపీలో మందుబాబులకు గుడ్ న్యూస్..

### రూ.80-90 లకే క్వార్టర్



అమరావతీ**(శుభోదయం న్యూస్ ):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని రకాల ఎన్ఎంసీ బ్రాండ్లకు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. గతంలో తక్కువ ధర కేటగిరీలో క్వార్టర్ రూ.200కు విక్రయించగా దాన్ని రూ.80-90లోపే నిర్ధారించాలని కూటమి ప్రభుత్వం యోచిస్తోంది. కొత్త మద్యం పాలసీపై ఎక్సైజ్ శాఖ కంపెనీల తో చర్చించింది. కొత్త పాలసీ ఈ నెల చివర్లో లేదా వచ్చేనెల తొలి వారం నుంచి అమల్లోకి రానుంది. మద్యం ధరలు భారీగా పెరగడంతో యువత గంజాయికి అలవాటు పడుతున్నారని ప్రభుత్వం భావిస్తోంది.

# సుజనా చౌదరి ఔదార్యం కార్యకర్తకు ఆర్థిక సాయం



విజయవాడ **(శుభోదయం న్యూస్ ):** ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో 41 వ డివిజన్లో సోమవారం గుండెపోటుతో మరణించిన జామ రమణ, కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది 41 వ డివిజన్ టిడిపి డివిజన్ అధ్యక్షులు పీవీ సుబ్బయ్యతో కలిసి పరామర్శించారు. నిరుపేద అయినటువంటి జామ రమణ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయాలని పివి సుబ్బయ్య సుజనా దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే తమ కార్యాలయ సిబ్బందికి మట్టి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందజేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే కార్యాలయంలో సిబ్బంది నగదును అందజేశారు. కార్యకర్తలకు ఎన్డీయే కూటమి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే సుజనా కు మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కన్నా జన్మదిన వేడుకలకు నోట్ బుక్స్ పంపిణీ చేసిన ఎన్డీఏ నేతలు



రాజుపాలెం,**(శుభోదయం న్యూస్ ):** సత్తెనపల్లి శాసనసభ్యుడు, మాజీ మంత్రి, కన్నా లక్ష్మీనారాయణ జన్మదినోత్సవ వేడుకలలో భాగంగా రాజుపాలెం గ్రామంలో ఉన్న ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎన్డీఏ కూటమి నేతలు నోట్ బుక్స్, పెన్నులు పెన్సిల్స్ అందజేశారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ జన్మదినోత్సవ వేడుకున్న పురస్కరించుకొని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ మాజీ సర్పంచ్ వాస వెంకటేశ్వర్లు ఆర్థిక సహకారంతో బుక్స్ పెన్నులు తదితర సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు పులిబండ్ల సాంబశివరావు, సకినాల వలి రాజు, జెట్టి కోటేశ్వరరావు, చౌక్కా గాలయ్య, పెద్దింటి శ్రీనివాసరావు, పగడాల శ్రీనివాసరావు, చౌక్కా వెంకటప్పయ్య, గుడారి గంగారావు, యమర్తి వెంకటరామయ్య, జలపాటి సోమయ్య, దుడుకు రామారావు,పెమ్మా అంకమ్మరావు, జక్కా రాము తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ 35వార్డులో శ్రమదానం నిర్వహించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము....





ఉయ్యూరు రిపోర్టర్, **(శుభోదయం న్యూస్ ):** ఎమ్మెల్యే వేనిగండ్ల రాము ఆధ్వర్యంలో గుడివాడ 35 వ వార్డులో శ్రమదానం..... ఐ లవ్ గుడివాడ కార్యక్రమాలను నిర్వహించారు. తొలుత గుడివాడ టిడిపి కార్యాలయం ప్రజా వేదిక నుండి 35వ వార్డు రాయల అప్పారావు వీధి వరకు సామాజిక, స్వచ్ఛంద, సేవా సంస్థల సభ్యులు, విద్యార్థులతో కలిసి పరిసరాల పరిశుభ్రతపై ఎమ్మెల్యే రాము అవగాహన ర్యాలీ నిర్వహించారు.అనంతరం స్థానిక ప్రజలతో 35వ వార్డులోని పలు ప్రాంతాల్లో డ్రైనేజీలలో, రోడ్ల వెంబడి ఉన్న చెత్తను ఎమ్మెల్యే రాము స్వయంగా తొలగించారు. ఎండ వేడిని సైతం లెక్కచేయకుండా ఎమ్మెల్యే రామునే స్వయంగా పరిసరాలను శుభ్రం చేస్తుండటంతో...... విద్యార్థులు, ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు శ్రమదానంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. నేడు శుభ్రం చేసిన వీధులను ప్రజలకు అప్పగించామని.....ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్థానికులకు ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మీడియాతో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు గొప్ప ఆలోచనల నుండి పుట్టిన జన్మభూమి, శ్రమదానం కార్యక్రమాల్లో ప్రతిపాదు భాగస్వామ్యుడు కావాలన్నారు.శ్రమదానం ద్వారా ప్రజలు ,ప్రభుత్వం భాగస్వామ్యులై పనిచేస్తే మన ప్రాంతాలన్నీ బాగుపడతాయన్నారు. వ్యవస్థలన్నీ సర్వనాశనమైన ఆంధ్రప్రదేశ్ ను గాడిలో పెట్టేందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎంతో కష్టపడుతున్నారనీ,వారి స్ఫూర్తితో మన ఊరును,మనమే బాగు చేసుకోవాలనీ ఎమ్మెల్యే రాము పిలుపునిచ్చారు. నేడు 5వందల మందితో.... ఒక ప్రాంతాన్ని పరిశుభ్రం చేసి.... రోడ్లపై కనీసం దుమ్ము కూడా లేకుండా ప్రజలకు అప్పగించామని,చంద్రబాబు స్ఫూర్తితోనే తాము ఐ లవ్ గుడివాడ ప్రాజెక్ట్ ను ప్రజల భాగస్వామ్యంతో ముందుకు తీసుకెళుతున్నామని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ప్రజల్లో స్ఫూర్తి కలిగించేలా గుడివాడ వ్యాప్తంగా జన్మ భూమి, శ్రమదానం కార్యక్రమాలు నిర్వహిస్తామని, మన పరిసరాలను శుభ్రం చేసుకునే, శ్రమదానం అంటే తనకు ఎంతో ఇష్టమని ఎమ్మెల్యే రాము అన్నారు. శ్రమదానం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, పురపాలక సంఘ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణారావు, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, నందివాడ అధ్యక్షులు దానేటి సన్యాసిరావు,బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, జనసేన పట్టణ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, బిజెపి అధ్యక్షుడు ఎర్రపోతు అర్జున్, 35 వార్డు పెద్దలు లయన్స్ క్లబ్, భారత్ వికాస్ పరిషత్, వాకర్స్ అసోసియేషన్, రోటరీ క్లబ్, పలు కళాశాలల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, పలు స్వచ్ఛంద, సామాజిక, సేవా సంస్థల సభ్యులు, ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిజం - జర్నలిస్టులు ఫోర్త్ ఎస్టేట్ ఎలా అయ్యారు....

### ఫోర్త్ ఎస్టేట్ ముందున్న మూడు ఎస్టేట్స్ ఏవి... అనే విషయాన్ని తెలుసుకుందాం...




స్టేట్ బ్యూరో,**(శుభోదయం న్యూస్ ):** మానవ మనుగడకు, ప్రగతికి ఈ దేశ ప్రజాస్వామ్య ప్రభుత్వానికి నాలుగు స్తంభాలుగా ఉన్న వ్యవస్థ ల్లో జర్నలిజం (ఫోర్త్ ఎస్టేట్) అనేది ప్రధాన మైనదిగా ఉంది. ఈ ఫోర్త్ ఎస్టేట్ (జర్నలిజం) కన్నా ముందున్న ఆమూడు స్తంభాలు ఏవి,అనేది మనలో చాలా మందికి తెలియదు.... కదా ప్రజాస్వామ్య ప్రభుత్వానికి ఈ నాలుగు స్తంభాలు ఎంతో అవసరం.

**(1)శాసన రంగం.**

**(2)పాలనా రంగం**

**(3)న్యాయశాఖ**

**(4)వర్కింగ్ జర్నలిస్ట్**

ఈ నాలుగు ఎస్టేట్స్ మనదేశ ప్రజాస్వామ్య ప్రభుత్వానికి నాలుగు స్థంభాలుగా ఉన్నాయి. వాటి వివరణ కూడా క్లుప్తంగా తెలుసుకుందాం.

(1)శాసన రంగం.: ప్రతి రాష్ట్రానికి ఒక శాసనసభ ఉంటుంది. ఎన్ని కైన రాష్ట్ర ఎమ్మెల్యేలు, అలాగే శాసనమండలి సభ్యులు లేదా? మహిళలు ఇలా ప్రజా ప్రతి నిధులతో రూపొందించబడింది. ఇది ఫస్ట్ ఎస్టేట్ గా ఉంది.

(2)పాలనా రంగం: ఎగ్జిక్యూటివ్ అనేది అధికార ప్రభుత్వంలో నిర్వాహక లేదా పర్యవేక్షక అధికారం కలిగి ఉన్న వ్యక్తి లేదా ?కొద్దిమంది వ్యక్తుల సమూహాన్ని సూచిస్తుంది. కార్యనిర్వాహకుడు సీఎం ప్రభు త్వపరంగా చట్టాన్ని,(జి.ఓ) లు అమలు చేయడానికి మరియు అమలు పరచడానికి బాధ్యత వహిస్తాడు. దీనినే సెకండ్ ఎస్టేట్ గా పిలుస్తారు.

(3)న్యాయశాఖ: దేశంలో పలు రాష్ట్రాలుగా ఉన్న అక్కడి ప్రభుత్వాల పరిధిలో ఉన్న ప్రభుత్వ మొత్తం భాగం ఆ పరిధిలో న్యాయ వ్యవస్థకు బాధ్యత వహిస్తుంది. దాని న్యాయ స్థానాలలో న్యాయమూర్తు లందరినీ కలిగి ఉంటుంది. దీనినే థర్డ్ ఎస్టేట్ అని అంటారు.

(4)వర్కింగ్ జర్నలిస్ట్: జర్నలిజం అనగా ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య వారధిగా సత్వర సందేశాలు,ఫోటోలు, వీడియోల రూపంలో సేకరించి ఆ సమాచారాన్ని పత్రిక, లేదా టీవీల ద్వారా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య సమాచారాన్ని విస్తృతపరిచే విధానాన్ని జర్నలిజం అంటారు.దీనినే ఫోర్త్ ఎస్టేట్ అని కూడా పిలుస్తారు. ఈ ఫోర్త్ ఎస్టేట్ ప్రతినిధులను కూడా జర్నలిజం రంగంలో వర్కింగ్ జర్నలిస్టులుగా ఉన్న వారిని మాత్రమే ఫోర్త్ ఎస్టేట్ ప్రతినిధిగా గుర్తిస్తారు. దేశంలో ఉన్న అన్ని రంగాలలో జర్నలిజం ఎందుకు ఫోర్త్ ఎస్టేట్ అయ్యింది అంటే దీనికి ప్రతినిధులుగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ఒక ప్రత్యేక మైన గుర్తింపు కలిగి నిత్యం ప్రజల్లో తిరుగుతూ ప్రజల అవసరాలను,ప్రభుత్వ విధానాలకు అనుసం ధానం చేసే వారధిగా జర్నలిస్టులను ప్రభుత్వం రెండున్నర శతాబ్దాల క్రితమే గుర్తించింది. ఇంతటి గౌరవ ప్రదమైన హోదాతో ఎంతోమంది సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి సమస్యల పరిష్కారం కొరకు పాటుపడుతున్న రంగం జర్నలిజం.

# మహాత్ముని బాటలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

### సర్పంచ్ పసుపులేటి వెంకటస్వామి



రాజుపాలెం, **(శుభోదయం న్యూస్ ):** గ్రామాలే దేశానికి పట్టుకోమ్మలని గ్రామ స్వరాజ్యమే దేశ ప్రగతికి మార్గం అన్న మహాత్ముడి మాటలను స్ఫూర్తిగా తీసుకుని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని పంచాయతీలను బలోపేతం చేస్తోందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారని పల్నాడు జిల్లా,సత్తెనపల్లి నియోజకవర్గం,రాజుపాలెం మండలం బీరవల్లి పాయ నూతన సర్పంచు పసుపులేటి వెంకటస్వామి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పసుపులేటి మీడియాతో మాట్లాడుతూ 34 సంవత్సరాల క్రితం స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవ వేడుకల జరిపేందుకు ఇచ్చిన జీవోను మార్చి కొత్తగా నిధులు భారీగా పెంచుతూ జీవో విడుదల చేసిన క్రమంలో హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. అలానే కృతజ్ఞతలు కూడా తెలియజేశారు. రాష్ట్రమంతటా పంద్రాగస్టు వేడుకలు పండుగలా జరగాలనే ఆకాంక్షతో జెండా పండుగ నిధులను పందాయతీలకు భారీగా పెంచటం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. ఆగస్టు 15న జెండా వందనం గ్రామగ్రామానా పండగలా చేసే విధంగా 5 వేల జనాభా కంటే తక్కువగా పంచాయతీలకు రూ.100లు నుంచి10 వేలకు, 5 వేల జనాభా దాటిన పంచాయతీలకు 250లు నుంచి 25 వేలకు పెంచిన క్రమంలో రాష్ట్ర ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. సర్పంచులు సగర్వంగా గ్రామంలోని అందరినీ పిలిచి మరీ జెండా పండుగను నిర్వహించుకునేలా వారికి కూటమి ప్రభుత్వం నిధులు ఇస్తున్న క్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలిపారు.

# క్విట్ ఇండియా ఉద్యమంలో బాపట్లది అద్వితీయమైన పాత్ర



బాపట్ల పట్టణం,**(శుభోదయం న్యూస్ ):** అద్వితీయమైన పాత్రను పోషించిందని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ చెప్పారుసోమవారం 82 వ క్విట్ ఇండియా దినోత్సవ సందర్భంగా ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో మండల కార్యాలయం వద్ద గల సమరయోధుల శిలాఫలకం వద్ద ఆనాటి నాయకులకు నివాళులర్పించారు ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ బాపట్ల వాసులు పలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టి బ్రిటిష్ వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించారునాయకులు కోర్టు లో సబ్ జడ్జి కుర్చీలోకూర్చుని బాపట్ల స్వతంత్ర పట్టణమని ప్రకటించారు ఉద్రిక్త మైన జన సమూహాలు రైల్వే స్టేషన్ పై దాడిచేసిఇన్సులేటర్లను టెలిగ్రాఫ్ స్తంభాలను పగులగొట్టారుఈ సందర్భంగా పలువురు నాయకులు అరెస్ట్ అయ్యారు కార్యక్రమంలో బాపట్ల తహసీల్దార్ కృష్ణకాంత్ ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు నాయకులు పమిడి భాస్కరరావు గొలపల శ్రీనివాసరావుహనుమాన్జి బి. బాబురావుటీ భాస్కరరావు బాలకోటేశ్వరరావుసురేష్ తదితరులుపాల్గొన్నారు.

# బావదేవుని ఊరేగింపు

### నూతన రథం నిర్మాణ పనులు పరిశీలన





బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్ ) : బాపట్ల పట్టణం తూర్పు సత్రంలో నూతనంగా నిర్మిస్తున్న భావన్నారాయణ స్వామి వారి రథాన్ని పరిశీలించిన బాపట్ల శాసనసభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు తెలుగుదేశం జనసేన బీజేపీ నాయకులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం




బాపట్ల పట్టణం,**(శుభోదయం న్యూస్ ):** ఏపీ లో అమలాపురం అనే జిల్లానే లేదు దాని అసలు పేరు డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా గా ప్రభుత్వ సర్క్యులర్ లలో మార్చవలసిందిగా విజ్ఞప్తి! బాపట్ల నియోజకవర్గం బహుజన్ సమాజ్. పార్టీఇన్చార్జిగుదేరాజారావు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నామకరణ విషయమై ఏపీ రాష్ట్ర ప్రభుత్వం మెమో నంబర్ 2516735 ద్వారా- రానున్న ఆగస్టు 15న, స్వతంత్ర దినోత్సవ సభల్లో ఏఏ జిల్లా కేంద్రాల్లో ఏఏ మంత్రులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలో తెలుపుతూ ది. 9.8.24 వ తేదీన సర్క్యులర్ జారీ చేసిందిబి కొత్తగా ఆవిర్భవించిన ఎన్టీఆర్, వైఎస్ఆర్, అన్నమయ్య,సత్యసాయి %ఙ్రూ=% లాంటి వ్యక్తుల పేరున కొత్తగా ఏర్పడ్డ అన్ని జిల్లాల పేర్లు యధాతథంగా పేర్కొనబడగాప్రధానంగా మరింత దుర్మార్గకరమైన విషయం ఏమంటే ఆ పట్టికలో లిడా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పేరు లేదు కానీ అదే పట్టికలో 23వ జిల్లా గా అమలాపురంఅని రాయబడిందిఏపీ లో అమలాపురం జిల్లా" అనేది ఎక్కడా లేదు అందువల్ల ది. 9.8.24 వ తేదీన మెమో నంబర్ 2516735 ద్వారా విడుదల చేసిన సర్క్యులర్ లో 23వ స్థానంలో పేర్కొన్న అమలాపురంపేరు స్థానంలో డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలి గా పేర్కొనవలసిందిగా బహుజన సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుంది అంతేకాక ఉత్తరోత్తరా జరిపే ప్రభుత్వ అన్ని కార్యకలాపాల్లో కోనసీమ ప్రాంతాన్ని డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాగా మాత్రమే వ్యవహరించాలని కూడా సూచిస్తున్నాముఈ విషయం తమరి ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయాలని విన్నవించుకుంటున్నాము మా అర్జీని పరిశీలించి గౌరవ కలెక్టర్ గారు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలోగుదే రాజారావు ఇంచార్జ్ బహుజనసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు తురుమెళ్ళ అమ్మేశ్వరరావు గారు తమత సైనిక రాష్ట్ర ఉపాధ్యక్షులు దగ్గమల్లి శ్రీకర్ బాబు బీసీ కే పార్టీ నాయకులు సలగల చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయులకు ఘన నివాళులు, జ్యోతి ప్రదర్శన

### జై గౌడ ఉద్యమ మహిళ నాయకులు బిసి జాతీయ నాయకుడు ఉప్పాల మురళి గౌడ్





బాపట్ల పట్టణం,**(శుభోదయం న్యూస్ ):** జై గౌడ్ నాయకులు మహనీయులకు జ్యోతి ప్రదర్శన చేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా బీసీ బడుగు బలహీన వర్గాల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జై గౌడ్ ఉద్యమ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పాల మురళి గౌడ్ మాట్లాడుతూ ప్రధానంగా మహనీయులకు జ్యోతి ప్రదర్శన కార్యక్రమం గౌడ మహిళలతో ప్రారంభించడం శుభసూచకం అన్నారుఈ కార్యక్రమానికి పూర్తిస్థాయిలో కృషిచేసిన జై గౌడ ఉద్యమ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వట్టికూటి రామారావు గౌడ్ అన్నకు రాష్ట్ర అధ్యక్షులు చిట్టి బొమ్మ కిషోర్ గౌడ్ కు అదేవిధంగా పలు రాష్ట్రాల నుంచి పలు జిల్లాల నుంచి పలు గ్రామాల నుంచి విచ్చేసిన గౌడ సంఘీయులు గౌడ పెద్దలు జై గౌడ ఉద్యమ నాయకులు గౌడ జేఏసీ నాయకులు అందరూ కూడా ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయడం ఈ కార్యక్రమంలో మురళి గౌడ్ అనే నేను భాగస్వామి అవడం చాలా సంతోషదాయకం అన్నారు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.




## సేవలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ
# అర్జీ దారులకు ఆహారం మంచినీరు



బాపట్ల పట్టణం,(**శుభోదయం న్యూస్ ):** బాపట్ల జిల్లా కలెక్టరేట్ నందు అర్జీదారుల సేవలో రెడ్ క్రాస్ సీనియర్ సభ్యుడు అల్లం గోపీకృష్ణ ఆకలితో వివిధ గ్రామాల నుంచి కలెక్టర్ కు తమ సమస్యలను విన్నవించుకునే అర్జీదారులకు ఆహారం మంచినీరు అందించే సేవ ఎంతో తృప్తిగా వుందనిరెడ్ క్రాస్ సీనియర్ సభ్యుడు అల్లం గోపీకృష్ణ అన్నారు ప్రతి సోమవారం నిర్వహిస్తున్నఫిర్యాదుల దినోత్సవం లో 300 పైగా అల్పాహార పంపిణీ అందించారుసేవలో పాలుపంచుకుని ఆర్థిక సహకారం అందించారు ఛైర్మన్ నారాయణ భట్టు డి వి రమణబాబు బూర్లె రామ సుబ్బారావు శ్రీ రామశర్మ, శ్రీ రామ చంద్రమూర్తి గోపీ కృష్ణ పాల్గొన్నారు.

## మరణంలోనూ జీవిస్తున్న మన ' జంపా ' పుస్తకావిష్కరణ సభ




ఒంగోలు, (**శుభోదయం న్యూస్ ):** స్థానిక సుందరయ్య భవన్ రోడ్ లోని భారతి నర్సింగ్ హోమ్ నందు మారణంలోనూ జీవిస్తున్న మన జంపా.. పుస్తకావిష్కరణ జనవిజ్ఞాన వేదిక ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖుల సంకలనంగా జనవిజ్ఞాన వేదిక ప్రచురణగా వచ్చిన " మరణం లోనూ జీవిస్తున్న మన జంపా " పుస్తక ఆవిష్కరణ డాక్టర్ కొల్లా నాగేశ్వరావు గారి చేతుల మీదుగా జరిగింది . డా// కొల్లా నాగేశ్వర రావు గారు మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక ఆవిర్భావ సభ్యులలో ఒకరైన జంపా కృష్ణ కిషోర్ గారు 1988 నుండి సైన్స్ ప్రచార కార్యక్రమంలో రాష్ట్రం లో అప్పటి ఆంధ్ర ప్రదేశ్ ఇప్పటి తెలంగాణా , ఆంధ్రప్రదేశ్ లలో మూఢ నమ్మకాలని పారద్రోలడానికి ఎంతో ప్రయత్నం చేశారన్నారు. సమతా విభాగం అధ్యక్షురాలు సమత న్ ఇంకా బ్రతికే ఉన్నారన్నారు. ఈ కార్యక్రమం సమన్వయ కర్తగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర సభ్యులు శ్రీ కొల్లా మధు గారు వ్యవహరించారు . ఈ కార్యక్రమంలో చిగురుపాటి చిన్నాజి, శ్రీమతి మీనా, ధనుంజయ, శ్రీమతి కొండమ్మా గారు మొదలగు వారు పాల్గొన్నారు.

## వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ ఛైర్మన్ గా నాగేశ్వరరావు



రెంటచింతల(**శుభోదయం న్యూస్ ):** మండల కేంద్రమైన రెంటచింతల లోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ ఛైర్మన్ గా కట్టమూరి వెంకట నాగేశ్వరరావును ఆలయ కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గత రాత్రి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొని ఆలయ అభివృద్ధికి ఎంతగానో తోడ్పడిన నాగేశ్వరరావు సేవలు కొనియాడుతూ తిరిగి ఆయననే ఆలయ ఛైర్మన్ గా కొనసాగాలని కోరడంతో ఎన్నిక ఏకగ్రీవమైంది. సమావేశంలో ఆలయ కమిటీ సెక్రటరీగా నాళం చినబాబు, కోశాధికారిగా దేవరశెట్టి వెంకట నరసయ్య లు ఎన్నికయ్యారు. అనంతరం ఆలయ ఛైర్మన్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల మనోభావాలకు అనుగుణంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతూ అమ్మవారి సేవలు కొనసాగిస్తామన్నారు. తనకు అమ్మ వారి సేవా భాగ్యం తిరిగి కల్పించిన ఆర్యవైశ్యులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో మండల ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు ఏచూరి వెంకట సైదయ్య, నాళం చినబాబు, ఆకుల నరసింహారావు, గుండా రామమూర్తి, కట్టమూరి శ్రీనివాసరావు తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# తప్పుడు ప్రచారాలు మానుకోండి!



### వైసిపికి మంత్రి డోలా హితవు!!

టంగుటూరు,(**శుభోదయం న్యూస్ ):** వైసిపి తప్పుడు ప్రచారం మానుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి సోమవారం నాడు మీడియా సమావేశంలో వైసిపికి నాయకత్వానికి హితవు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులకు చెందిన 27 పథకాలను రద్దు చేసి విదేశీ విద్యకు అంబేద్కర్ పేరు మార్చి జగన్ తన పేరు పెట్టుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఆ సమయంలో వైసీపీ నాయకులు ఎక్కడున్నారన్నారు. అంబేద్కర్ మహనీయుడని వైయస్ జగన్ దళిత ద్రోహి అని పేర్కొన్నారు. అంబేద్కర్ పేరు కంటే జగన్ పేరు పెద్దదిగా ఉండటం నిజం కాదా అని ప్రశ్నించారు? డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి ఇది అవమానం కాదా అన్నారు. జగన్ పేరును తొలగించి వైసీపీ పార్టీలో ఉన్న దళితులే ఎవరో తొలగిస్తే అంబేద్కర్ విగ్రహం పై దాడి జరిగినట్లు వైసిపి తప్పుడు ప్రచారం చేస్తుందన్నారు. వైసీపీ నీచ రాజకీయాలు చూసి దళితులు అసహ్యించుకుంటున్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ఎన్సీపీ పార్టీలో మహిళల చేరిక



రామగుండం,(**శుభోదయం న్యూస్):** ఎన్సీపీ పార్టీ మహిళా నాయకురాలు పొన్నం రజిత యాదవ్ ఆధ్వర్యంలో ప్రగతి నగర్ కు చెందిన మహిళలు ఎన్సీపీ పార్టీలో చేరడం జరిగింది. ఈ చేరికల కార్యక్రమానికి నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ ముఖ్య అతిథిగా హాజరై



మహిళలకు పార్టీ కండువాలు కప్పి ఎన్సీపీ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గోలివాడ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ " నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ ఆదేశాలతో రామగుండం కార్పోరేషన్ 39వ డివిజన్ , ప్రగతి నగర్ కు చెందిన మహిళలను పార్టీలో చేర్చుకోవడం జరిగిందని, మేము ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని, ప్రజా సమస్యలపై పోరాడతామని మాపై ఉన్న నమ్మకంతో పార్టీలో చేరిన వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికార పక్షాన్ని నిలదీస్తామని" అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సీపీ నాయకులు చెన్నూరి నాగరాజు, మహిళా నాయకురాలు పొన్నం రజిత యాదవ్, అర్కుటి పద్మ, మేకల రాజేశ్వరి, నూనె కనుక లక్ష్మీ, గుంటి జయమ్మ, తుంగ పోచమ్మ, ఇరుకుల లక్ష్మీ, దేశబత్తుల రజిత, ఇర్ఫానా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



పెద్దపల్లి జిల్లాప్రతినిధి,(**శుభోదయం న్యూస్):** సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ , జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి అర్జీదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పెద్దపల్లి పట్టణానికి చెందిన వి.తిరుపతమ్మ తన భర్త ఫిబ్రవరి 10, 2022న మరణించారని, తనకు వితంతువు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. గోదావరిఖని పట్టణం విటల్ నగర్ కు చెందిన ఎండి.రిహాజుద్దిన్ స్వయం ఉపాధి యూనిట్ ఏర్పాటు కోసం ఏదైనా రుణ సదుపాయం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా లీడ్ బ్యాంక్ మేనేజర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి మండలం చీకురాయి గ్రామానికి చెందిన ఎం.లక్ష్మీ ఉపాధి హామీ పనులు చేస్తుండగా ఏప్రిల్ 19, 2024న ప్రమాదవశాత్తు విషపూరితమైన పాము కుట్టడంవల్ల వైద్య ఖర్చుల నిమిత్తం ఖర్చు చేసిన ఖర్చులను ఉపాధి హామీ కింద మంజూరు చేయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.మంథని మండలం రచ్చపల్లి గ్రామానికి చెందిన నగావత్ రుకమ్మ తమ ఇల్లు, పోలం ఓపెన్ కాస్ట్ మైనింగ్ విస్తీర్ణంలో సింగరేణి ప్రాజెక్టు కింద స్వాధీనం చేసుకున్నారని, మాకు ప్రకటించిన ఆర్-ఆర్ ప్యాకేజీ లో తన పేరు తన కుమారుని పేరు రాలేదని, తనకు తన కుమారుడికి సైతం ఆర్-ఆర్ ప్యాకేజీ వచ్చేలా చూడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మంథని ఆర్డిఓ కు రాస్తూ పరిశీలించి సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చెక్ డ్యామ్ లో నీట మునిగి వ్యక్తి మృతి....



పాపన్నపేట్, (**శుభోదయం న్యూస్):** ఏడుపాయల చెక్ డ్యాంలో ఆదివారం స్నానం చేయడానికి వెళ్లి ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి నీట మునిగి మృతి చెందాడు. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు.... సంగారెడ్డి జిల్లా బుదేరా కు చెందిన చాకలి గోపాల్( 44) కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.అతని నాయనమ్మ చనిపోవడంతో నిద్ర చేయడం కోసం శనివారం ఏడుపాయలకు వచ్చారు. ఆదివారం ఉదయం స్నానం చేసేందుకు గోపాల్ చెక్ డ్యాం వద్దకు వెళ్లాడు.స్నానం చేస్తూ ప్రమాదవశాత్తు నీట మునిగి పోయాడు.కుటుంబీకులు గమనించి స్థానికుల సాయంతో చెక్ డ్యామ్ లో గాలించారు. పోలీసులకు సమాచారం అందించడంతో వారు ఘటనా స్థలానికి చేరుకొని చెక్ డ్యామ్ లో గాలించి మృతదేహాన్ని వెలికి తీశారు.పోస్టుమార్టం నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు కొడుకు వివేకానంద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## పెద్దపల్లి జిల్లాను మాదకద్రవ్యాల రహితంగా తీర్చిదిద్దుతాం



గోదావరిఖని టౌన్, (**శుభోదయం న్యూస్):** రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలోఅందరం కలిసి పెదపల్లి జిల్లాను తద్వారా దేశాన్ని మాదక ద్రవ్యాల రహితంగా తీర్చిదిద్దడానికి దృఢ నిర్ణయం తీసుకుంటామని రామగుండం నగర పాలక సంస్థ సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. కేంద్ర సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో "నశా ముక్త్ భారత్ అభియాన్ " ఆరంబించి ఐదు సంవత్సరాలవుతున్న సంధర్భంగా " వికసిత్ భారత్ కా మంత్ర - భారత్ హెు నశా సే స్వతంత్ర" థీమ్ తో కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది . ఈ నేపధ్యం లో జిల్లా అదనపూ కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) ఆదేశాల మేరకు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రాయలింగు , రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ రావు , వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.



## సీనియర్ జర్నలిస్ట్ మదునన్న కుటుంబానికి న్యాయం జరగాలి

**నాయిని మదునన్న కుటుంబానికి న్యాయం జరగాలని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని రామగుండం ప్రెస్ క్లబ్ సభ్యులు కొవ్వొత్తి ర్యాలీని నిర్వహించి నివాళులర్పించడం జరిగింది**




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(**శుభోదయం న్యూస్):** గోదావరిఖని,హనుమాన్ నగర్ కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ నాయిని మధునన్న అప్పుల బాధను భరించలేక ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడనే పుకార్లు వట్టి అబద్ధాలు. మధునయ్య సింగరేణిలో ఉద్యోగం చేసి పదవి విరమణ పొందిన తర్వాత ఆయనకు వచ్చిన డబ్బులతో అతని కుటుంబానికి కావాల్సినవన్నీ సమకూరుస్తూ మిగిలిన డబ్బులను రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అప్పుగా ఇవ్వడం జరిగిందని వారు ఆ డబ్బులు తిరిగి ఇవ్వకుండా ఆయనను ఎన్నో ఇబ్బందులకు గురి చేస్తూ బెదిరింపులు కూడా చేశారని అందుకు మనస్థాపానికి గురైన మధునయ్య ఆత్మహత్య చేసుకున్నట్లు మరణ వాంగ్మూలం కూడా రాశారని తెలుస్తుంది. దీనిపై అధికారులు,నాయకులు,ప్రెస్ క్లబ్ సభ్యులు,జర్నలిస్ట్ సంఘాలు, యూనియన్లకు అతీతంగా నాయిని మదునన్న కుటుంబానికి అండగా నిలబడాలని కోరుతూ రామగుండం ప్రెస్ క్లబ్ సభ్యులు నిన్న రాత్రి కొవ్వత్తి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామగుండం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యోయో టీవీ కమీషనరేట్ బ్యూరో ఇంచార్జ్ లక్ష్మీనారాయణ గౌడ్,శుభోదయం పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మహంకాళి సంపత్,ప్రజా పోరు రిపోర్టర్ మామిడిపల్లి శ్రీనివాస్,శ్రీనివాస్(వెన్నెల) రామగుండం ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యా వాలంటరీ నియామకం పై ఆశలు..

### గడ్డం పండరి (పూర్వ వివి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి.)

టేక్మాల్,(**శుభోదయం న్యూస్):** ఉపాధ్యాయుల కొరత తో కొట్టుమిట్టాడుతున్న ప్రభుత్వ పాఠశాలలో విద్యా వాలంటీర్ల నియామకం చేపట్టాలని ఇప్పటికే కొన్ని జిల్లాలలో( నారాయణపేట, వికారాబాద్) అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ల పేరుతో విద్యా వాలంటీర్లను నియామకం పై ఆమోదం లభించింది. కావున మన మెదక్ జిల్లాలో కూడా ప్రభుత్వ పాఠశాలలో వెంటనే విద్యా వాలంటరీ నియమించాలని కోరుచున్నాను. జిల్లాలో ఇటీవల బదిలీలు, పదోన్నతులతో బడులలో చాలాచోట్ల ఖాళీలు ఏర్పడినచోట వెంటనే విద్యా వాలంటీర్లను నియమించాలని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు లేకపోవడం వలన సరియైన బోధన జరగడంలేదని,నూతన డీఎస్సీ ద్వారా కొత్త ఉపాధ్యాయులు వచ్చేంతవరకు గతంలో పనిచేసిన విద్యా వాలంటీర్లను జిల్లా కలెక్టర్లకు ప్రతిపాదనలు పంపాలని నిరుద్యోగులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ దిశగా ప్రజాప్రతినిధులు చొరవ గ్రామీణ ప్రాంతంలో పేద విద్యార్థులకు మేలు జరుగుతుందని అదేవిధంగా నిరుద్యోగులకు కూడా పాజి అవకాశం లభిస్తుందని కోరుకుంటున్నాను. విద్యా వాలంటీర్ల నియామకం కోసం ఎప్పటినుంచి ఎదురుచూస్తున్నామని పరిపాలన అధికారి చొరవ తీసుకొని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని గతంలో పనిచేసిన విద్యా వాలంటీర్లకు ప్రాధాన్యత ఇవ్వాలని, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ఎంతోమంది నిరుద్యోగులకు ప్రయోజనం చేకూరుతుంది.

## పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ ను కలిసిన రామగుండం గురుకుల కళాశాల పేరెంట్స్ కమిటీ నాయకులు



రామగుండం(**శుభోదయం న్యూస్):** పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ అరుణ శ్రీ, రామగుండం నగర కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్‌ను రామగుండం గురుకుల కళాశాల నూతన పేరంట్స్ కమిటీ నాయకులు సోమవారం కలిశారు. రామగుండం గురుకుల కళాశాలలోని సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లారు. ప్రదానంగా రామగుండం గురుకుల కళాశాలకు వెళ్లే రోడ్డు పూర్తి స్థాయిలో బాగాలేదని, రోడ్డు గుంతలతో, వరద నీరు, బురదతో నిండిపోయిందని, ఆ మార్గం గుండా వెళ్లే వారు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, ఒక్కోసారి అదుపు తప్పి ఆ బురదలో పడిపోయి గాయాల పాలవుతున్నారని, ఇప్పటికైనా ఆ మార్గం గుండా రోడ్డు ఏర్పాటు చేయాలని, అలాగే హాస్టల్‌లో జనరేటర్ చెడిపోయిందని, వెంటనే జనరేటర్‌కు మరమ్మత్తులు చేయాలని, హాస్టల్ ఆవరణలో పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని, ఏపుగా పెరిగిన చెట్ల పొదలను తొలగించాలని, హాస్టల్‌లో విద్యార్థులకు పూర్తి స్థాయిలో నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు చర్యలు తీసుకోవాలని, త్వరితగతిన హాస్టల్‌కు పూర్తి స్థాయి ప్రిన్సిపాల్‌ను నియమించాలని, విద్యార్థులకు హాస్టల్‌లో మిషన్ భగీరథ వాటర్ అందించాలని, విద్యార్థుల అవసరాలకు తగినంత మంచినీరు సరిపోవడం లేదని, వెంటనే కళాశాలలో బోరు ఏర్పాటు చేయాలని, శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని వినతి ద్వారా విన్నవించారు. ఈ కార్యక్రమంలో పేరంట్స్ కమిటీ చైర్మన్ కాంపల్లి సతీష్‌తోపాటు వైస్ చైర్మన్ బాదె క్రాంతి, ప్రధాన కార్యదర్శి దుర్గం మురళీధర్, సెక్రటరీ సంకె సతీష్, ట్రెజరర్ రొడ్డ రాజేశ్వర్ రావు, జాయింట్ సెక్రటరీ స్వాతి, అడ్వైజర్స్ భాగ్యలక్ష్మి, తిరుమల, పల్లె శ్రీనివాస్, శంకర్, యమున, మంగ, దుబ్బయ్య, సువర్ణ, పేరంట్స్ కమిటీ నాయకులు పాల్గొని, సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడాలని వారిని కోరారు.



## డీఆర్డీవోను కలిసిన తాడ్వాయి మండల ఫీల్డ్ అసిస్టెంట్లు



కామారెడ్డి జిల్లా (**శుభోదయం న్యూస్):** కామారెడ్డి జిల్లాకు వచ్చిన డీఆర్డీవో ఎం.సురేందర్ కు తాడ్వాయి మండల ఉపాధి హామీ విభాగము ఫీల్డ్ అసిస్టెంట్లు శాలువాతో సత్కరించి, మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం అధ్యక్షుడు పి.శంకర్, ఉపాధ్యక్షుడు కె.రమేశ్, సెక్రెటరీ బి. సంతోష్, కోశాధికారి జి.సాయన్న, వై.సంజీవరెడ్డి, నీరడి బాల్రాజు, ఎస్.రాజు తదితరులు పాల్గొన్నారు.

# టేక్మాల్ లో ఆత్మీయ వీడ్కోలు సన్మానం



టేక్మాల్,(**శుభోదయం న్యూస్):** టేక్మాల్ మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. గత కొంతకాలంగా విధులు నిర్వహిస్తున్న మండల పరిషత్ పర్యవేక్షకులు విష్ణు వర్ధన్, పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు బదిలీపై వేలగా సోమవారం వారిని తాజా మాజీ ఎంపీపీ చింత స్వప్న రవి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప, టేక్మాల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ నాయికోటీ సుప్రజా భాస్కర్, స్థానిక ప్రజా ప్రతినిధులు ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగరీత్యా బదిలీలు సహజమని ఇక్కడ ఉద్యోగం చేసిన ప్రజలకు చేసిన సేవలు మరువలేనివి వారు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలకు ఉద్యోగులు చేసిన సేవలను ప్రజాప్రతినిధులు కొనియాడారు, ఈకార్యక్రమంలో ఎమ్మార్వో కృష్ణ, ఎంపీడీవో రియాజ్ దీన్, ఇరిగేషన్ శాఖ ఏఈ ప్రణిత, వ్యవసాయ అధికారి రాంప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప, టేక్మాల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ నాయికోటీ సుప్రజా భాస్కర్, నాయకులు యంఎ సలీం,చింతా రవి, పాపయ్య, షేక్ మహజర్, నారాయణ రెడ్డి, రమ్మజా నాయక్ మోహన్ నాయక్, హనుమంతు, సురేందర్ రెడ్డి, సాయి రెడ్డి , అధికారులు ఎపివో పౌలు, యూసుఫ్, రాములు, హరి సింగ్ నాయక్, సంతోష్ ,మహిపాల్ రెడ్డి, లక్ష్మన్, టేక్మాల్ మేజర్ గ్రామ పంచాయతీ ఈవో రాకేష్, పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా భూ సదస్సులు జయప్రదం చేయాలి...

### వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు సత్యయ్య పిలుపు....



దోమ,(శుభోదయం న్యూస్): దోమ మండలం లో ధరణి పోర్టల్ తో బాధపడుతున్న రైతులు పేదల భూ సమస్యలు పరిష్కరించాలని, అనేక సంవత్సరాలుగా ఉన్న పేదలందరికీ కొత్త పట్టా పాస్ బుక్కులు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కొడంగల్ పట్టణంలో రెడ్డి బసిరెడ్డి ఫంక్షన్ హాల్ లో 2024 ఆగష్టు13 న నిర్వహించబోయే జిల్లా భూ సదస్సులు జయప్రదం చెయ్యాలని నేడు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు జిల్లా భూ సదస్సు కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఎమ్. సత్యయ్య, రఘురామ్ మాట్లాడుతూ... దోమ మండలం లో అనేక సంవత్సరాలుగా ప్రభుత్వ అసైన్డ్ మరియు అటవీ భూములలో సాగులో ఉన్న ప్రజలకు పట్ట పాసుబుక్కులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధరణి పోర్టల్ వల్ల ఏర్పడిన భూ సమస్యలు వెంటనే పరిష్కరించాలని సదస్సు నిర్వహించడం జరుగుతుంది.ఈ సదస్సులో భవిష్యత్తులో పేదల భూ సమస్యల పరిష్కారం కొరకు ప్రణాళిక రూపొందించి పోరాటాలకు సన్నదం కావడానికి ప్రణాళిక రూపొందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తయ్య,శేఖర్,కృష్ణ,మొగులయ్య రాంచెంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

## సుందిళ్ల, జనగామ గ్రామ భూమి బాధితులకు న్యాయం చేయాలని సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేసిన బాధితులు



రామగుండం(శుభోదయం న్యూస్): సుందిళ్ల జనగామ గ్రామ భూమి బాధితులకు న్యాయం చేయాలని గతంలో ఓసిపి పై రోడ్డు కింద సింగరేణి తమ భూములను కోల్పోయిన బాధితులకు కొంతమంది అధికారులు అండదండలతో ధరణిలో అక్రమ పట్టాలు చేయించుకుని భూమి ఎక్కడ ఉన్నదో తెలియకుండానే తమ427 సర్వే నెంబర్ లో 325 ఎకరాలను పాయింటు 64 ఎకరాలు భూమి బినామీల పేర్ల మీద ఎక్కించుకోవడం జరిగింది దాని ద్వారా నిజమైన భూమి బాధితులకు న్యాయం జరగక బినామీలు సింగరేణి యాజమాన్యం మరియు రెవెన్యూ డిపార్ట్మెంట్ కు సంబంధించిన అధికారులతో కుమ్మక్కై నష్టపరిహారం కోట్ల రూపాయల్లో తీసుకున్నారు. నిజమైన బాధితులు నష్టపోవడం జరిగింది వెంటనే ఇప్పుడు ఈరోజు సుందిళ్ల జనగాం గ్రామంలో మళ్ళీ భూ రిస్ సర్వే కొరకు సంబంధిత అధికారులు ఈరోజు వెరిఫికేషన్ చేయడం జరుగుతుంది కనుక అక్కడ నిజమైన బాధలను గుర్తించి వారికి నష్టపారురం సింగన యాజమాన్యం ఇచ్చే విధంగా చూడాలని ఆ యొక్క గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

## కోటపల్లి హైస్కూలలో భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమం

### బాల్యవివాహాలపై అవగాహన కల్పించిన ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీ దేవమ్మ



తనకల్లు,(శుభోదయం న్యూస్): తనకల్లు మండలం కోటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భేటీ బచావో. భేటీ పడావో కార్యక్రమం ఘనంగా



నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ మాట్లాడుతూ మిషన్ శక్తి ప్రోగ్రాం లో భాగంగా కోటపల్లి హైస్కూలలో బాలికలకు బాలియా వివాహాలు పై బాలిక విద్య బాలికలు హక్కులు బాధ్యతలు చట్టాల గురించి సంబంధించిన అధికారులు అవగాహన కల్పించడం జరిగింది సూపర్వైజర్ లక్ష్మీ దేవమ్మ మాట్లాడుతూ పై అధికారుల ఆదేశాల మేరకు భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని సమాజంలో జరుగుతున్న ఆడపిల్ల వివక్షతను రూపుమాపాలని తెలిపారు సూపర్వైజర్ జయమ్మ మాట్లాడుతూ అమ్మాయిలకు సమస్య వచ్చినప్పుడు నిర్భయంగా వారికి దగ్గరలో ఉన్న అధికారులకు తెలియజేసి ఆపదనుండి బయటపడాలని ఇందుకు సంబంధించిన సిబ్బంది అందుబాటులో ఉన్నారని తెలిపారు మహిళా కార్యదర్శి రిహన ఫాతిమా .మాట్లాడుతూ అమ్మాయిలకు గుడ్ టచ్. బ్యాడ్ టచ్. గురించి వివరించారు అలాగే మహిళలకు సంబంధించిన టోల్ ఫ్రీ నెంబర్లు 1098, 112,100,181. ఈ నెంబర్ల గురించి అమ్మాయిలకు అవగాహన కల్పించారు మౌనిక మాట్లాడుతూ అమ్మాయిలకు 18 సంవత్సరాలు అబ్బాయిలకు 21 సంవత్సరాలు పూర్తి అయిన తర్వాతే వివాహం చేయాలని బాల్య వివాహాలు చట్ట నిత్య నేరం అని అందుకు సహరించిన ప్రతి ఒక్కరూ కి శిక్ష పడుతుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో వెంకటరమణ. వేమ నారాయణ. శ్రీనివాసులు. మహమ్మద్ రఫీ. భాగ్యమ్మ. సాయి లక్ష్మి, స్వరూప, శోభ రాణి, అంజనమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

## గుండె పోటుతో 10వ తరగతి విద్యార్థిని చనిపోవడం బాధాకరం

### విద్య సంస్థలలో విద్యార్థులపై ఉపాధ్యాయులు ఒత్తిడి పెంచోద్దు



గోదావరిఖని టౌన్(శుభోదయం న్యూస్): రామగుండం పారిశ్రామిక ప్రాంత మైన ఎన్ టి పి సి టౌన్ షిప్ లోని సెయింట్ క్లేర్ హైస్కూల్లో 10.వ తరగతి చదువుతున్న విద్యార్థిని సాహితీ అతి చిన్న వయసులో గుండె పోటుతో.. మృతి చెందడం చాల బాధాకరం. విచారకరం ఆ విద్యార్థిని సాహితీ తల్లి దండ్రులకు బిఆర్ఎస్ పార్టీ రామగుండం నియోజక వర్గ సీనియర్ నాయకులు ఈదునూరి నర్సింగ్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆ కుటుంబానికి భగవంతుడు కొండంత మనో ధైర్యాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నాను. ఇటీవలే రాష్ట్ర వ్యాప్తంగా అతి చిన్న వయసులో గుండె పోటుతో చనిపోయిన వారి సంఖ్య రోజురోజుకు పెరిగి పోతున్న నేపథ్యంలో గోదావరిఖనిలో 10. వ తరగతి విద్యార్థిని సాహితీ చనిపోవడం బాధాకరం, ఈ గుండెపోటు మరణాల దృష్ట్యా పిల్లల ఆహారపు అలవాట్ల పై తల్లి దండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి, పాఠశాలలో మరియు కళాశాలలో విద్యార్థులకు గుండె పోటుకు సంబంధించి సి.పి.ఆర్ పై అవగాహన కల్పించాలి. అలాగే విద్యార్థిని విద్యార్థులపై ఉపాధ్యాయులు, తీవ్ర మైన ఒత్తిడి పెంచవద్దని ఆయా విద్య సంస్థల యాజమాన్యాలను బిఆర్ఎస్ పార్టీ పక్షాన కోరుతున్నాను.

## ఆత్మహత్య చేసుకునేందుకు పోచారం ప్రాజెక్టులో దూకిన మహిళ

### కాపాడిన ఇద్దరు యువకులు.



నాగిరెడ్డిపేట్(శుభోదయం న్యూస్): కుటుంబ కలహాలతో జీవితంపై విరక్తి చెంది పోచారం ప్రాజెక్ట్ లో దూకి మహిళా ఆత్మహత్యకు పాల్పడినట్లు స్థానిక ఎస్సై మల్లారెడ్డి తెలిపారు. ఎస్సై మల్లారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మెదక్ పట్టణానికి చెందిన వనం నాగరాణి భర్త బాబయ్య (33)కుటుంబ కలహాల కారణం గా జీవితంపై విరక్తి చెంది పోచారం ప్రాజెక్టు లో దూకడంతో అక్కడే ఉన్న మాల్ తుమ్మెద గ్రామానికి చెందిన నరేష్, మరియు అఖిల్ గమనించి వెంటనే ఆమెను బయటకు తీసి, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్సై మల్లారెడ్డి సిబ్బంది తో సంఘటన స్థలానికి చేరుకొని ప్రాణాపాయ స్థితిలో ఉన్న నాగరాణి కడుపులో నుండి నీటిని తొలగించారు.ఆత్మహత్య యత్నానికి పాల్పడిన వనం నాగరాణి ని వారి కుటుంభ సభ్యులకు అప్పగించినట్టు ఎస్సై మల్లారెడ్డి తెలిపారు.



# నాపై అమెరికా కుట్ర

### సెయింట్ మార్టిన్ ద్వీపం, బంగాళాఖాతంపై పెత్తనం కోరింది

### షేక్ హసీనా తీవ్ర ఆరోపణలు

### హింసాకాండ, మరణాలు చూడలేకే రాజీనామా చేశానని వెల్లడి

### త్వరలో బంగ్లాదేశ్‌లో అడుగు పెడతానని ప్రకటన



న్యూఢిల్లీ: బంగ్లాదేశ్ ప్రధాని పదవి నుంచి తనను తప్పించడం వెనుక అమెరికా హస్తముందని చెప్పారు షేక్ హసీనా సంచలన ఆరోపణలు చేశారు. సెయింట్ మార్టిన్ ద్వీపాన్ని, బంగ్లా సరిహద్దుల వెంబడి బంగాళాఖాతంపై పెత్తనాన్ని అప్పగించాలని అమెరికా కోరింది. అలా చేసి ఉంటే నా పదవికి ఢోకా ఉండేది కాదు" అన్నారు. బంగ్లా ప్రయోజనాలకు గొడ్డలిపెట్టు వంటి ఆ డిమాండ్లకు ఒప్పుకోనందుకే తనను దింపేసి కీలుబొమ్మ ప్రభుత్వాన్ని గద్దెనెక్కించాలని అమెరికా కుట్ర పన్నిందని మండిపడ్డారు. విద్యార్థుల శవాల మీదుగా అధికారం దక్కించుకోవాలని ప్రత్యర్థులు కుట్రలు చేశారని ఆరోపించారు. దేశంలో హింసాకాండను, మృతదేహాల ఊరేగింపులను చూడటం ఇష్టం లేకే రాజీనామా చేసినట్టు వెల్లడించారు. భారత్‌లో తలదాచుకుంటున్న హసీనా తాజాగా ఓ ఆంగ్ల పత్రిక ద్వారా బంగ్లాదేశ్ ప్రజలకు సందేశం విడుదల చేశారు. దేశం వీడే ముందు దీన్ని ప్రజలందరికీ చదివి విన్పించాలని భావించినా వీలు పడలేదన్నారు. కుట్రదారుల వలలో చిక్కుకోవద్దని బంగ్లా ప్రజలకు పిలుపునిచ్చారు. అవామీ లీగ్ నేతలు, కార్యకర్తలపై దాడులు, హత్యలు, వారి ఆస్తుల విధ్వంసంపై ఆవేదన వ్యక్తంచేశారు. భగవంతుడి దయతో త్వరలో బంగ్లాదేశ్ చేరుకుంటానన్నారు.

### అమాయక విద్యార్థులను రెచ్చగొట్టారు

విద్యార్థులను రజాకార్లుగా తానెప్పుడూ సంబోధించలేదని హసీనా తెలిపారు. స్వార్థ ప్రయోజనాల కోసం వారిని రెచ్చగొట్టడానికి తన వ్యాఖ్యలను వక్రీకరించారని మండిపడ్డారు. అమెరికాపై హసీనా గతంలోనూ ఆరోపణలు చేశారు. బంగ్లాదేశ్‌లో వైమానిక స్థావరం ఏర్పాటుకు అనుమతిస్తే ఎన్నికల్లో ప్రధాని పదవి నిలబెట్టుకోవడానికి సహకరిస్తామంటూ ఓ దేశం ఆఫర్ ఇచ్చిందని గత మేలో ఆమె వెల్లడించారు.

### చీఫ్ జస్టిస్‌గా రెఫాత్ అహ్మద్

ఢాకా: బంగ్లాదేశ్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తిగా జస్టిస్ సయ్యద్ రెఫాత్ అహ్మద్ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. విద్యార్థి నేతల డిమాండ్‌తో సీజే, ఐదుగురు న్యాయమూర్తులు శనివారం రాజీనామా చేయడం తెల్సిందే. దేశంలో అశాంతికి ఆజ్యం పోసే వదంతుల వ్యాప్తిపై యూనుస్ ప్రభుత్వం కన్నెర్రజేసింది. వాటిని ప్రచారం చేసే, ప్రచురించే మీడియా సంస్థలను మూసేస్తామని హెచ్చరించింది.

### హసీనా ఎలాంటి ప్రకటనా చేయలేదు: కుమారుడు

హసీనా ఓ ఆంగ్ల పత్రిక ద్వారా విడుదల చేశారంటున్న ప్రకటన పూర్తిగా అవాస్తమని ఆమె కుమారుడు సాజిబ్ వాహెద్ జాయ్ చెప్పారు. బంగ్లాదేశ్‌లో ప్రభుత్వాన్ని మార్చేందుకు అమెరికా కుట్ర పన్నిందని ఆమె చెప్పినట్టుగా వచ్చిన ఆ కథనమంతా పూర్తిగా కట్టుకథ అని ఆరోపించారు. "దీనిపై నా తల్లితో మాట్లాడాను. బంగ్లాను వీడే ముందు గానీ, వీడాక గానీ ఏ పత్రికకూ తాను అలాంటి ప్రకటన విడుదల చేయలేదని ఆమె స్పష్టం చేశారు" అని తెలిపారు.

### ఏమిటీ సెయింట్ మార్టిన్ ద్వీపం

అమెరికాపై హసీనా ఆరోపణలతో సెయింట్ మార్టిన్ ద్వీపం ఒక్కసారిగా వార్తల్లోకి ఎక్కింది. ఇది ఈశాన్య బంగాళాఖాతంలో బంగ్లాదేశ్‌కు చెందిన కాక్స్ బజార్–టెక్నాఫ్ ద్వీపకల్పానికి దక్షిణంది 9 కి.మీ. దూరంలో ఉంది. కేవలం 3 చదరపు కి.మీ. విస్తీర్ణముండే ఈ ద్వీపాన్ని బెంగాలీలో నారికేళ్ (కొబ్బరి) ద్వీపమంటారు. ఇందులో 3,700 మంది నివసిస్తున్నారు. చేపల వేట, వరి సాగు, కొబ్బరి తోటల పెంపకం వారి వృత్తి. ఈ ద్వీపం వ్యూహాత్మకంగా అతి కీలక ప్రాంతంలో ఉంది. చైనాతో వైరం దృష్ట్యా భావి అవసరాల దృష్ట్యా ఇక్కడ సైనిక స్థావరాన్ని ఏర్పాటుకు అమెరికా ప్రయత్నిస్తోంది.

# భూమి రెండో పొర నుంచి... రాళ్ల నమూనా!

### సముద్రగర్భం నుంచి 1.26 కి.మీ. లోతులో సేకరణ

### తొలిసారిగా చేజిక్కిన భూ ప్రవార శిల

### జీవావిర్భావం గుట్టు వీడే ఆస్కారం

### బ్రిటన్ భూ భౌతిక శాస్త్రవేత్తలు అత్యంత అరుదైన ఘనత సాధించారు.



నేషనల్ డెస్క్ : భూమి రెండో పొర అయిన మ్యాంటల్ (ప్రవారం) నుంచి తొలిసారిగా రాళ్ల నమూనాలను సేకరించగలిగారు. అట్లాంటిక్ మహాసముద్ర గర్భం నుంచి ఏకంగా 1,268 మీటర్ల మేర లోపలికి తవ్వి మరీ వాటిని వెలికితీశారు! భూగర్భంలో ఇప్పటిదాకా అత్యంత లోతైన ప్రాంతం నుంచి సేకరించిన శిల నమూనా ఇదే!! భూ ప్రవారంలో ఇంత లోతు దాకా డ్రిల్లింగ్ చేయగలగడమూ ఇదే మొదటిసారి. మహాసముద్రాల్లో డ్రిల్లింగ్ పనులు చేపట్టడంతో తిరుగులేని రికార్డున్న నౌక జోయిడిస్ రిజల్యూషన్ సాయంతో ఈ ఘనత సాధించారు. భూమి పుట్టుకకు సంబంధించిన ఇప్పటిదాకా మనకందని పలు కీలక రహస్యాల గుట్టు విప్పడంలో ఈ నమూనాలు ఎంతగానో ఉపయోగపడుతున్నట్టు సైంటిస్టులు చెబుతున్నారు. ఇప్పటిదాకా మనకంతగా తెలియని భూ ప్రవారం తాలూకు కూర్పు, అక్కడ నిత్యం జరిగే కీలక రసాయనిక ప్రక్రియల గురించి విలువైన సమాచారం కూడా తెలుస్తోందట.

### అతి పెద్ద ముందడుగు

భూమి ప్రధానంగా మూడు పొరలుగా ఉంటుంది. బాహ్య పొరను పటలం అంటారు. రెండో పొర రాళ్లమయమైన ప్రవారం కాగా అత్యంత లోపలి భాగమైన కేంద్రమండలం మూడో పొర. భూమి మొత్తం పరిమాణంలో ప్రవారం వాటాయే 80 శాతం దాకా ఉంటుంది. అట్లాంటిక్ మహాసముద్ర గర్భంలో దాగున్న అట్లాంటిస్ పర్వత శ్రేణి నుంచి అత్యంత వ్యయ ప్రయాసలకు ఓర్చి మరీ తాజా నమూనాలను సేకరించగలిగారు. భూ ప్రవార శిలా ఖండాలు సముద్ర జలాలతో ఎలా ప్రతిచర్య చెందుతున్నాయో అర్థం చేసుకోవడానికి తాజా నమూనాల విశ్లేషణ బాగా దోహదపడిందట. వందలాది కోట్ల ఏళ్ల కింద భూమిపై తొలిసారిగా జీవం ఎలా పురుడు పోసుకుందో తెలుసుకునే క్రమంలో ఈ తాజా వివరాలను అతి పెద్ద ముందడుగుగా సైంటిస్టులు అభివర్ణిస్తుండటం విశేషం.

### సేకరణ అంత ఈజీ కాదు...

భూ ప్రవార శిలలు మానవాళికి ఇప్పటిదాకా అందరానివిగానే ఉండిపోయాయి. అందుకు కారణం లేకపోలేదు. భూ పలకలు పరస్పరం కలిసే చోట్ల, అదీ సముద్ర గర్భంలో మాత్రమే వాటిని సేకరించే వీలుంది. దాంతో సైంటిస్టులు అదే మార్గంలో ప్రయత్నించి ఫలితం సాధించారు. మహాసముద్ర గర్భంలో మిడ్ అట్లాంటిక్ రిడ్జ్‌కు అతి సమీపంలో ఉన్న అట్లాంటిస్ పర్వతశ్రేణి వద్ద ప్రవార శిలలు మనకు గట్టి ప్రయత్నంతో అందేంతటి లోతులోనే ఉంటాయన్న అంచనాతో రంగంలోకి దిగారు. 2024 ఏప్రిల్ నుంచి జోయిడిస్ ఇదే పనిలో గడిపింది. చివరికి జూన్ నాటికి రికార్డు స్థాయి లోతు దాకా డ్రిల్లింగ్ చేసి 886 అడుగుల పొడవున్న శిలా నమూనాను వెతికి తీయగలిగారు. ఈ క్రమంలో సముద్రగర్భం నుంచి 200 మీటర్ల లోతుకు తవ్విన గత రికార్డు తుడిచిపెట్టుకుని పోయింది. పైగా నాటి ప్రయత్నంలో పెద్దగా ప్రవార శిలలేవీ చిక్కలేదు కూడా. కనుక ఎలా చూసినా తాజా నమూనాల వెలికితీత అన్ని రికార్డులనూ బద్దలు కొట్టిందని కార్డిఫ్ వర్సిటీ జియాలజిస్టు, ఈ అధ్యయన సారథి జొహాన్ లీసెన్‌బర్గ్ చెప్పారు. "ప్రవార శిలను పరిశీలించిన మీదట విలువైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. వాటిలోని ఖనిజ మూలకాలు వివిధ ఉష్ణోగ్రతల వద్ద సముద్ర జలంతో పలు రకాలుగా ప్రతి చర్య జరుపుతున్నట్టు తేలింది. ఫలితంగా సూక్ష్మజీవజాల ఉనికికి అతి కీలకమైన మీథేన్ వంటి సమ్మేళనాలు ఏర్పడుతున్నాయి. ఇంకా వీలైనన్ని ఉష్ణోగ్రతల వద్ద వాటిని విశ్లేషించిన మీదట భూమిపై జీవావిర్భావం తాలూకు రహస్యాలెన్నో విడిపోయే అవకాశముంది" అని ఆయన వివరించారు. ఈ పరిశోధన వివరాలను సైన్స్ జర్నల్‌లో ప్రచురించారు.


# డిజిటల్ చెల్లింపులు మరింత సురక్షితం

### ఓటీపీ స్థానంలో పిన్, పాస్‌వర్డ్, బయోమెట్రిక్ పద్ధతులు

### సైబర్ నేరాల అడ్డుకట్టే లక్ష్యంగా కొత్త మార్గదర్శకాలు

### రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నిర్ణయం

### అడిషనల్ ఫ్యాక్టర్ ఆఫ్ అథంటికేషన్ విధానాలకు ఆమోదం



అమరావతి: 'మీ బ్యాంకు ఖాతా బ్లాక్ అయ్యింది.. మీ ఫోన్‌కు ఓటీపీ పంపాం.. అది చెప్పండి.. వెంటనే ఖాతాను పునరుద్ధరిస్తాం'.. ఈ మాటలు నమ్మి ఎవరైనా ఓటీపీ నంబర్ చెప్పారో అంతే.. వారి ఖాతా ఖాళీ. కొన్నేళ్లుగా బెంబేలెత్తిస్తున్న సైబర్ నేరాల తీరిది. దాదాపు 65 శాతం సైబర్ నేరాలకు ప్రధాన కారణం అవాంఛనీయమైన వ్యక్తులకు ఓటీపీ నంబర్ చెప్పేయడమేనని తేలింది. వేగం పుంజుకుంటున్న ఆర్థిక వ్యవస్థకు తగ్గట్లుగా పెరుగుతున్న ఆధునిక సమాచార సాంకేతిక పరిజ్ఞానంతో దేశంలో డిజిటల్ చెల్లింపులు అమాంతంగా పెరుగుతున్నాయి. ఈ పరిస్థితిని దుర్వినియోగం చేస్తూ సైబర్ ముఠాలు చెలరేగిపోతున్నాయి. అందుకే సైబర్ మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు డిజిటల్ చెల్లింపుల విధానంలో సంస్కరణలు తీసుకురావాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నిర్ణయించింది. ఈ మేరకు ఓటీపీ నంబరుకు ప్రత్యామ్నాయంగా మరికొన్ని విధానాలను అమలులోకి తీసుకురావాలని నిర్ణయం తీసుకుంది.

### మూడు ప్రత్యామ్నాయ విధానాలు..

డిజిటల్ చెల్లింపులను మరింత సురక్షితం చేసేందుకు ఆర్బీఐ 'అడిషనల్ ఫ్యాక్టర్ ఆఫ్ అథంటికేషన్ (ఏఎఫ్ఏ) విధానాలను ఆమోదించింది. అంటే ఓటీపీతోపాటు ఈ అదనపు అథంటికేషన్‌ను కూడా కచ్చితంగా పరిశీలించిన అనంతరమే డిజిటల్ చెల్లింపుల ప్రక్రియ పూర్తవుతుంది. ఆ అదనపు అథంటికేషన్ డైనమిక్‌గా ఉంటుంది. చెల్లింపు లావాదేవీ మొదలైన తరువాత అది జనరేట్ అవుతుంది. అది కూడా ఆ ఒక్క లావాదేవీకే పరిమితమవుతుంది. త్వరలోనే అమలులోకి రానున్న ఈ కొత్త మార్గదర్శకాల్లో మూడు ప్రత్యామ్నాయ విధానాలను పొందుపరిచింది. అవి.. నాలెడ్జ్ బేస్డ్: ఖాతాదారుడు (చెల్లింపుదారుడు)కు మాత్రమే తెలిసిన సమాచారాన్ని తెలపాల్సి ఉంటుంది. ఆ ఖాతాదారుడు ముందుగా నిర్ణయించుకున్న పాస్‌వర్డ్, పాస్‌ఫ్రేజ్, పిన్ నంబర్‌లలో ఒకదాన్ని ఎంటర్‌చేస్తేనే డిజిటల్ చెల్లింపు ప్రక్రియ పూర్తవుతుంది. పొసెషన్ బేస్డ్: ఖాతాదారుడు (చెల్లింపుదారుడు) తాను వ్యక్తిగతంగా కలిగి ఉన్నవాటి సమాచారాన్ని తెలపాల్సి ఉంటుంది. హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్‌లకు టోకెన్ల వంటి తనకు మాత్రమే తెలిసిన సమాచారాన్ని ఎంటర్‌చేస్తేనే డిజిటల్ చెల్లింపు పూర్తవుతుంది. బయోమెట్రిక్ బేస్డ్: వేలిముద్రలు, ఐరీస్, ముఖ గుర్తింపు వంటివి. అవి సరిపోలితేనే డిజిటల్ చెల్లింపు సాధ్యపడుతుంది.

### వీటికి మినహాయింపులు..

తాజా మార్గదర్శకాల పేరుతో రోజువారీ సాధారణ లావాదేవీలు, తక్కువ మొత్తం చెల్లింపుల ప్రక్రియకు ప్రతిబంధకం కాకుండా ఆర్బీఐ జాగ్రత్తలు కూడా తీసుకుంది. అందుకే ఈ కొత్త విధానం నుంచి కొన్నింటికి మినహాయింపులిచ్చింది. మినహాయింపులు ఇచ్చిన డిజిటల్ చెల్లింపులు ఏమిటంటే..

' దుకాణాలు, వాణిజ్య కేంద్రాలు, ఇతర కేంద్రాల్లో రూ.5వేల లోపు చెల్లింపులు.. ' బ్యాంకుల ద్వారా రికరింగ్ చెల్లింపుల (నియమిత కాలంలో ఆటోమెటిగ్గా బ్యాంకు ఖాతాల నుంచి చెల్లింపులు) కోసం ముందుగానే ఆమోదించి బ్యాంకుకు తెలిపిన లావాదేవీలు.. ' రూ.లక్షలోపు మ్యూచువల్ ఫండ్స్ చెల్లింపులు.. ' బీమా ప్రీమియంల చెల్లింపులు.. ' క్రెడిట్ కార్డు చెల్లింపులు.. ' రూ.15వేల వరకు ఇ–మ్యాండేట్ చెల్లింపులు.. ' టోల్‌గేట్ల వద్ద చెల్లింపులు.

# నెలాఖరులోగా 'నామినేటెడ్'


## 25కిపైగా కార్పొరేషన్ పదవుల భర్తీ యోచనలో సీఎం రేవంత్

## సీఎం అమెరికా నుంచి తిరిగి రాగానే ఢిల్లీకి..

## టీపీసీసీ చీఫ్ ఎంపిక, నామినేటెడ్ అంశాలకు లైన్‌క్లియర్ అయ్యే చాన్స్

## మూడు, నాలుగు కీలక కార్పొరేషన్లను ఎమ్మెల్యేలకు ఇచ్చే యోచన!

## ఈసారి కులాల కార్పొరేషన్లకు కూడా చైర్మన్ల నియామకాలు



హైదరాబాద్: కాంగ్రెస్ నేతలకు మరోసారి పదవుల పందేరం చేసేందుకు రంగం సిద్ధమవుతోంది. రెండో దఫా నామినేటెడ్ పదవుల భర్తీపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టిపెట్టినట్టు తెలిసింది. ఇంతకుముందు 36 కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించగా.. ఈసారి మరో 25కుపైగా పోస్టులను నింపే యోచనలో ఉన్నట్టు సమాచారం. సీఎం రేవంత్ అమెరికా, దక్షిణ కొరియాల పర్యటన పూర్తి చేసుకుని వచ్చాక..

### ఢిల్లీ వెళ్లి ఈ విషయంపై అధిష్టానంతో చర్చలు

జరపనున్నారని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. పీసీసీ కొత్త అధ్యక్షుడి ఎంపికతోపాటు నామినేటెడ్ పోస్టుల భర్తీకి లైన్ క్లియర్ అవుతుందని.. ఈ నెలాఖరులోపే నామినేటెడ్ పదవుల జాబితా వెలువడుతుందని వెల్లడిస్తున్నాయి.

### పదవుల కోసం ఎదురుచూపులు ఎన్నో..

తొలి దఫాలో పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్లు దక్కనివారు, జిల్లా అధ్యక్షులు, ఇతర ముఖ్యనేతలు కలిపి 36 మందికి కార్పొరేషన్ చైర్మన్ పదవులు అప్పగించారు. ఆ జాబితాలో చోటుదక్కని చాలా మంది మలి జాబితా కోసం ఎదురుచూస్తున్నారు. చాలా కాలం నుంచీ పార్టీలో పనిచేస్తున్నవారు, విద్యార్థి నాయకులు, అధికార ప్రతినిధులుగా పనిచేస్తున్నవారు, మహిళా నేతలతోపాటు కొందరు సీనియర్లు కూడా పదవులు ఆశిస్తున్నారు. నెల రోజుల క్రితమే రెండో దఫా పదవుల పందేరం ఉంటుందనే చర్చ జరిగినా ఆ దిశగా అడుగులు పడలేదు. పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది దగ్గరపడుతోందని, వీలైనంత త్వరగా పదవులు ఇవ్వాలని ఆశావహులు రాష్ట్ర పార్టీ నాయకత్వానికి, అధిష్టానానికి విజ్ఞప్తులు చేస్తున్నారు.

### ఈసారి ఎమ్మెల్యేలకు కూడా!

రెండో రౌండ్ నామినేటెడ్ పదవుల జాబితాలో పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలకు కీలక కార్పొరేషన్ చైర్మన్ పదవులు దక్కనున్నట్టు చర్చ జరుగుతోంది. ఆర్టీసీ, సివిల్ సప్లైస్, మూసీ రివర్‌ఫ్రంట్ వంటి ముఖ్యమైన కార్పొరేషన్లను ఎమ్మెల్యేలకు అప్పగిస్తారని.. సామాజిక సమీకరణాల నేపథ్యంలో మంత్రివర్గంలో స్థానం దక్కనివారికి చైర్మన్ పదవులతోపాటు కేబినెట్ హోదా కల్పిస్తారని సమాచారం. ఇక బేవరేజెస్ కార్పొరేషన్, వైద్య మౌలిక సదుపాయాల కల్పన, హ్యాండ్లూమ్స్, గీత కార్పొరేషన్ తదితర పోస్టులు కూడా ముఖ్య నేతలకు అప్పగించనున్నట్టు తెలిసింది. వీటితోపాటు రాష్ట్రంలో ఏర్పాటు చేసిన కుల కార్పొరేషన్లకు కూడా ఈసారి చైర్మన్లను ప్రకటించే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటివరకు వైశ్య కార్పొరేషన్‌కు మాత్రమే చైర్మన్‌ను ప్రకటించగా.. మిగతా కులాల కార్పొరేషన్లకు కూడా చైర్మన్లను ప్రకటించాలని టీపీసీసీ నాయకత్వంపై ఒత్తిడులు వస్తున్నాయి.

## పవన్ కల్యాణ్‌కు ఆ మాత్రం కూడా తెలియదా..



**అమరావతి,:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై తెలంగాణ క్యాబ్ అసోషియన్స్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ క్యాబ్ డ్రైవర్లను హైదరాబాద్‌లో తిరగనివ్వాలన్న పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ క్యాబ్ అసోషియన్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మోటార్ వాహన చట్టం తెలియకుండా మాట్లాడుతున్నారని పవన్ తీరును ఎండగట్టారు. మోటార్ వాహన చట్టం ప్రకారం ఇతర రాష్ట్రాల వాహనాలు అనుమతి లేకుండా మరో రాష్ట్రంలో తిరగకూడదన్న విషయం తెలియదా అని ప్రశ్నించారు. పక్క రాష్ట్రం పర్మిట్ లేకుండా ఇక్కడ వాహనాలు నడపటం నేరమని చెప్పారు. మోటరు వాహనాల చట్టం నిబంధనలు ఉల్లంఘించడం సరైన విషయంకాదనే విషయనాన్ని ఈ సందర్భంగా పవన్‌కు గుర్తు చేశారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో జరిగిన క్యాబ్ డ్రైవర్ల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఎయిర్‌పోర్టులో కొందరు ఒకే వాహనానికి ఏపీ, తెలంగాణ రెండు నెంబర్ ప్లేట్లతో వాహనాలు నడుపుతున్నారు. ఈ విషయంపై తెలంగాణ క్యాబ్ డ్రైవర్లు.. ఏపీ క్యాబ్ డ్రైవర్ల మధ్య వివాదం చోటు చేసుకుంది. ఏపీ క్యాబ్ డ్రైవర్లను తెలంగాణలో రావొద్దని తేల్చి చెప్పేశారు. ఈ ఘటన తీవ్ర వాగ్వాదానికి దారి తీసింది. దీంతో ఏపీ క్యాబ్ డ్రైవర్లు తమ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. ఈ విషయంపై పవన్ కల్యాణ్ స్పందిస్తూ..హైదరాబాద్ ఉమ్మడి రాజధాని గడువు పదేళ్లు పూర్తి కాగానే.. ఏపీ క్యాబ్ డ్రైవర్లను తెలంగాణ డ్రైవర్లు నగరంలో అడ్డుకోవటం సరైంది కాదని పవన్ కల్యాణ్ తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల మధ్య సఖ్యత ఉండాలని పవన్ కల్యాణ్ కోరారు. ఏపీలో రాజధాని పనులు మొదలు కాగానే ఇక్కడే డ్రైవర్లకు మెరుగైన ఉపాధి దొరుకుతుందని ఆయన చెప్పుకొచ్చారు. సాటి డ్రైవర్లకు మానవతా దృక్పథంతో తెలంగాణ డ్రైవర్లు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి ఈ సమస్య పరిష్కారమయ్యేలా చొరవ తీసుకుంటామని ఏపీ డ్రైవర్లకు పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. దీంతో తాజాగా తెలంగాణ క్యాబ్ డ్రైవర్లు స్పందించి పవన్ కళ్యాణ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రవాళ్లకు పని కల్పించి , తాము పస్తులు పడుకోవాలా అంటూ తెలంగాణ క్యాబ్ డ్రైవర్లు పవన్ కల్యాణ్‌ను ప్రశ్నించారు.

## ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేస్తాం..
## 48 గంటల్లో రైతుల ఖాతాల్లోకి సొమ్ము..



**అమరావతి,:** గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న ధాన్యం సొమ్మును సంబంధించిన మొత్తానికి సంబంధించిన చెక్కులను రైతులకు పంపిణీ చేశారు మంత్రి నాదెండ్ల మనోహర్.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రైతులను సంక్షోభంలో నెట్టింది.. ప్రభుత్వ నిబంధనల మేరకు పంట పండించిన అనేక అక్రమాలు చోటు చేసుకున్నాయి.. రైతులను గత ప్రభుత్వం ఎంత ఇబ్బంది పెట్టిందో ప్రత్యక్షంగా చూశాం అన్నారు. అయితే, కొత్త ప్రభుత్వం ఏర్పడిన సమయంలో అధికారులతో సమీక్షించిన సమయంలో అనేక అక్రమాలు బయట పడ్డాయి.. ఎన్ని కష్టాలు ఎదురైన రైతులకు బకాయిలు చెల్లించాలని నిర్ణయించుకున్నాం గత ప్రభుత్వం చేసిన అరాచకంతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది.. కానీ, 674 కోట్ల రూపాయలు చెల్లింపులతో రైతుల్లో భరోసా కల్పిస్తుందన్నారు. గత ఐదేళ్లలో మీరు పడిన కష్టాలు అన్ని ఇన్ని కాదు అన్నారు. రైతులకు పెద్ద పీట వేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.. కౌలు రైతులను ఆదుకోడానికి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సొంత నిధులు ఖర్చు చేశారు.. కౌలు రైతులను ఆదుకోవాలనేది కూటమి ప్రభుత్వ నిర్ణయించిందన్నారు మంత్రి నాదెండ్ల.. గత ప్రభుత్వం గోనే సంచులు కూడా ఇవ్వలేక పోయిందని విమర్శించిన ఆయన.. 62 శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు.. రైతులు ఈజ్ ఆఫ్ డూయింగ్ చేయాలి.. రైతులు ఎవ్వరికీ భయపడాల్సిన పని లేదు.. వచ్చే సీజన్ నుంచి 48 గంటల్లో రైతుల ఖాతాల్లో పడతాయి.. రైతు సహాయక కేంద్రాల్లో ఈ పంట నమోదు చేసుకునే రైతులకు ఇన్స్యూరెన్స్ వర్తించేలా ఏర్పాటు చేస్తాం.. రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వం రైతులకు అనేక చర్యలు తీసుకోబోతుంది. ప్రతి ధాన్యం గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు మంత్రి నాదెండ్ల మనోహర్..

## రాజకీయాల్లో విలువలు అవసరం: బొత్స సత్యనారాయణ



విశాఖపట్నం: విశాఖపట్నం ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచేందుకు వైఎస్సార్‌సీపీకి పూర్తిగా బలం ఉందన్నారు మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ. అనైతికంగా కూటమి సర్కార్ ఎందుకు అభ్యర్థిని పోటీలో నిలుపుతోందని ప్రశ్నించారు. కాగా, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సోమవారం బొత్స సత్యనారాయణ నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం, ఆయన మీడియాతో మాట్లాడుతూ..'ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయాలని వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కోరారు. ఈ క్రమంలోనే ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఈరోజు నామినేషన్ వేశాను. మాకు సంఖ్యా బలం ఉంది. వైఎస్సార్‌సీపీ తప్పకుండా విజయం సాధిస్తుంది. మాకు 530 మందికి పైగా ప్రజాప్రతినిధుల బలం ఉన్నప్పుడు కూటమి అభ్యర్థిని ఎందుకు బరిలో నిలుపుతోంది?. వైఎస్సార్‌సీపీకి బలం ఉన్నప్పుడు అనైతికంగా ఎందుకు అభ్యర్థిని పెడుతున్నారు. ఒకవేళ టీడీపీ కనుక అభ్యర్థిని నిలబెడితే అది దుశ్చర్య అవుతుంది. ఇదిమే వ్యాపారం కాదు. మోజార్టీ ఉంది కాబట్టే పోటీ చేస్తున్నాం. మాకు నివాదం అవసరం లేదు. రాజకీయాల్లో విలువలు అవసరం. సంఖ్య దగ్గరగా ఉంటే తప్పులేదు. మాకు మెజార్టీ ఉన్నప్పుడు టీడీపీ అభ్యర్థిని నిలబెడుతుందని నేను అనుకోవడం లేదు' అంటూ కామెంట్స్ చేశారు.

## అంతర్జాతీయ యువజన దినోత్సవం..
## రాష్ట్ర యువతకు సీఎం శుభాకాంక్షలు



**హైదరాబాద్,** :అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి రాష్ట్ర యువతీ యువకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రేపటి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ యువత సన్మార్గంలో పయనిస్తూ దేశానికి మార్గ నిర్దేశకులు కావాలని ఒక సందేశంలో ఆకాంక్షించారు. తెలంగాణ యువత రాణించేలా ప్రజా ప్రభుత్వం అన్ని రంగాల్లో కార్యాచరణ తీసుకుందని సీఎం తెలిపారు. పెద్ద ఎత్తున ఉద్యోగాల భర్తీతో పాటు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చడం, పెడదారులను నియంత్రిస్తూ క్రీడల పట్ల ఆసక్తి పెంచడం తదితర నిర్ణయాలు అందులో భాగమే అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. మరోవైపు తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు రాబట్టే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని బృందం చేపట్టిన విదేశీ పర్యటన విజయవంతంగా సాగుతోంది. ప్రస్తుతం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన ముగించుకుని దక్షిణ కొరియా చేరుకున్నారు. పదిరోజుల ప్రణాళికలో భాగంగా ముఖ్యమంత్రి ఏడు రోజుల పాటు అమెరికాలోని వివిధ రాష్ట్రాల్లో పర్యటించారు. మంత్రి శ్రీధర్ బాబు, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిణ్ రెడ్డి కూడా రేవంత్ వెంట దక్షిణ కొరియా వెళ్లారు. అమెరికా పర్యటన విజయవంతంగా ముగిసిందని రేవంత్ పేర్కొన్నారు. అమెరికాకు కొత్త తెలంగాణను పరిచయం చేశామని రేవంత్ అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పేరున్న అమెరికా భారీ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయన్నారు.

# 'విదేశీ విద్య'కు నిధి ఏది

## బీసీ సంక్షేమశాఖలో బకాయిలు రూ.100 కోట్లకుపైనే..

## 2024-25 వార్షికబడ్జెట్‌లో ఈ పథకానికి రూ.80 కోట్ల కేటాయింపు

## నాలుగేళ్లుగా బిల్లులన్నీ పెండింగ్‌లోనే..



నల్లగొండ జిల్లాకు చెందిన స్వాతి (పేరుమార్చాం) 2019-20 సంవత్సరంలో విద్యానిధి పథకానికి అర్హత సాధించి అమెరికాకు వెళ్లి ఎంఎస్ చేసింది. మొదటి సంవత్సరం పూర్తయిన తర్వాత సర్టిఫికెట్లు అన్నీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసి అధికారులను పలుమార్లు సంప్రదిస్తే తొలివిడత సాయం కింద రూ.10 లక్షలు అందాయి. రెండో సంవత్సరం కోర్సు పూర్తి చేసి దాదాపు మూడు సంవత్సరాలు కావొస్తున్నా ఇప్పటివరకు రెండో విడత సాయం రూ.10 లక్షలు ఇంకా అందలేదు. ఇప్పటివరకు దాదాపు ఇరవైసార్లు బీసీ సంక్షేమ శాఖ అధికారుల చుట్టూ తిరిగినా, ఎప్పుడిస్తారనే దానిపై సరైన సమాధానం రాలేదు.

హైదరాబాద్: విదేశీ విద్యానిధి బకాయిల చెల్లింపులపై నీలినీడలు కమ్ముకున్నాయి. బకాయిలు రూ.100 కోట్లకు పైగా ఉండగా, ఈ బడ్జెట్‌లో కేవలం రూ.80 కోట్లే కేటాయించారు. దీంతో బకాయిల చెల్లింపుల ప్రక్రియ అటకెక్కినట్టేనా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ పథకం కింద అర్హత సాధించి విదేశాలకు వెళ్లి కోర్సు పూర్తి చేసినా, ఆ విద్యార్థులకు ఇంకా రెండోవిడత ఆర్థికసాయం అందనే లేదు. 2019-20 వార్షిక సంవత్సరం నుంచి విద్యానిధి నిధుల విడుదల నెమ్మదించింది. దీంతో బీసీ సంక్షేమశాఖ తనవద్ద ఉన్న నిధుల లభ్యతకు అనుగుణంగా విద్యార్థులకు మొదటివిడత సాయాన్ని అందిస్తూ రాగా... క్రమంగా రెండోవిడత సాయం అందలేదు. కోర్సు పూర్తి చేసి సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వం రెండోవిడత ఇవ్వకపోవడంతో ఆయా విద్యార్థులు దీనిపై ఆశలు వదులుకునే పరిస్థితి ఏర్పడింది.

### ఏటా రూ.60 కోట్లు కేటాయిస్తున్నా..


విదేశాల్లో ఉన్నతవిద్య అభ్యసించే బీసీ పేద విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం మహాత్మా జ్యోతిబాపూలే విదేశీ విద్యానిధి పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం కింద అర్హత సాధించిన విద్యార్థి ఉన్నతవిద్య చదివేందుకు ఆర్థికసాయం కింద గరిష్టంగా రూ.20 లక్షలు అందిస్తుంది. ఈ మొత్తాన్ని విద్యార్థి తిరిగి చెల్లించాల్సిన పనిలేదు. ప్రతి సంవత్సరం ఈ పథకం కింద 300 మందికి సాయం చేసేలా విద్యార్థుల అర్హతలను గుర్తించి లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లోనే రెండు వాయిదాల్లో రూ.10లక్షల చొప్పున ప్రభుత్వం జమ చేసేది. అయితే నాలుగేళ్లుగా ఈ పథకానికి నిధుల విడుదల తగ్గిపోయింది. ఏటా ఈ పథకం కింద రూ.60 కోట్లు బడ్జెట్‌లో కేటాయిస్తున్నా, వార్షిక సంవత్సరం పూర్తయ్యే నాటికి నిధుల విడుదల మాత్రం పూర్తిస్థాయి లో జరగడం లేదు. ఫలితంగా బకాయిలు పేరుకుపో యాయి. 2019-20 వార్షిక సంవత్సరం నుంచి పూర్తి స్థాయి నిధులివ్వకపోవడంతో ఇప్పటివరకు రూ.100 కోట్లు బకాయిలున్నట్టు బీసీ సంక్షేమశాఖ వర్గాలు చెబుతున్నాయి.

### నిధుల లభ్యతను బట్టి మంజూరు..

విద్యానిధి పథకం కింద ప్రభుత్వం బీసీ సంక్షేమశాఖకు ఏటా రూ.60కోట్లు బడ్జెట్‌లో కేటాయిస్తుంది. కానీ వార్షిక సంవత్సరం ముగిసే నాటికి కేటాయించిన బడ్జెట్‌లో అరకొరగానే ప్రభుత్వం నిధులు విడుదల చేస్తోంది. ఈ క్రమంలో అర్హత సాధించిన విద్యార్థులకు తొలివిడత కింద రూ.10లక్షలు చొప్పున ఖాతాల్లో జమ చేస్తున్న బీసీ సంక్షేమశాఖ...ఆ తర్వాత రెండోవిడత చెల్లింపులపై చేతులెత్తేసింది. దీంతో ఆ చెల్లింపులు క్రమంగా పేరుకుపోతు న్నాయి. 2019-20, 2020-21, 2021-22 విద్యా సంవత్సరాలకు సంబంధించి చాలామంది విద్యార్థులకు తొలివిడత నిధులు అందగా... 2022-23 విద్యా సంవత్సరం విద్యార్థులకు మాత్రం తొలివిడత నిధులు కూడా అందలేదు.

# దేశ'భుక్తి' గేయం





ఎప్పటి గురజాడ! ఎప్పటి దేశభక్తి గీతం! నూటపాతికేళ్ళ క్రితం నాటి ఆ గీతం ఇన్ని కోట్ల తెలుగుప్రజల పెదాలపై ఎన్ని కోట్ల సార్లు నర్తించి ఉంటుంది! 'దేశమును ప్రేమించుమన్నా' అని చెప్పే ఆ గీతం నిత్యస్మరణనే కాదు, నిరంతరాచరణను ఉద్బోధించడం లేదా అది కాలభేదాలను దాటి నూతనత్వాన్ని తెచ్చుకునే సముజ్వలపాఠం కాదా? దాని సారమూ, సందేశమూ జాతి జనులలో ఇప్పటికైనా ఇంకాయా మనదేశం లాంటి జనతంత్ర వ్యవస్థలో రాజకీయ, ఆర్థిక, సామాజికాది అన్ని రంగాలకూ ఎప్పటికీ దిశానిర్దేశం చేసే మహిమాన్విత మంత్రం ఆ గీతం! అరవై అయిదు పంక్తుల ఆ గీతంలో మనకు ఎంత చటుక్కున గుర్తొస్తాయో, అంతే అలవోకగా మరచిపోయే పంక్తులు రెండేబీ అవి, 'దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్'! ఆ కవితాహారంలో అవే మణిపూసలైన మహావాక్యాలు. దేశాన్ని మట్టిగానూ, భూభాగంగానూ చూడడమే పరిపాటి కాగా, మనుషులుగా గుర్తించిన గురజాడ తన కాలానికి ఎన్నో మన్వంతరాలు ముందున్నాడు. దేశమంటే మనుషులని ఎలుగెత్తి చాటడంలో వేల సంవత్సరాల వెనక్కి వెళ్లగలిగిన విలక్షణ క్రాంతదర్శి ఆయన. దేశమూ, రాజ్యమూ అనే భావనే అంకురించని గణసమాజంలో అస్తిత్వానికి మనిషే మణిదీపమూ, కొలమానమూనూ... గురజాడ గీతోపదేశానికి పూర్తి వ్యతిరేకదిశలో నేటి మన ప్రజాస్వామికగమనం సాగుతున్న వైనాన్ని ఆ గీతంలోని ప్రతి చరణమూ ఛెళ్ళున చరచి చెబుతుంది. వొట్టి మాటలు కట్టిపెట్టి, గట్టి మేలు తలపెట్టమంటాడాయన. మంచి గతమున కొంచెమే, మందగించక ముందుకడుగేయమంటాడు. వ్యర్థకలహం వద్దనీ, కత్తి వైరం కాల్చమనీ హితవు చెబుతాడు. దేశాభిమానపు గొప్పలు మానేసి జనానికి నికరంగా పనికొచ్చేది చేసి చూపమంటాడు. దేశస్థులంతా చెట్టపట్టాలు వేసుకు నడవాలనీ, అన్ని జాతులూ, మతాలూ అన్నదమ్ముల్లా మెలగాలనీ సందేశిస్తాడు. మతం వేరైనా మనసులొక్కటై మనుషులుండాలంటాడు. దేశమనే దొడ్డవృక్షం ప్రేమలనే పూలెత్తాలనీ, ఆ చెట్టు మూలం నరుల చెమటతో తడిసి ధనమనే పంట పండించాలనీ స్వప్నిస్తాడు... మరో రెండురోజుల్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవానికి ముస్తాబవుతున్న భారత జనతంత్ర ప్రస్థానం గురజాడ చూపిన జాడకు ఏ కొంచెమైనా దగ్గరగా ఉందా? వొట్టి మాటల వరదలో గట్టి మేలు గడ్డిపరక అయింది. మంచి అంతా గతంలోనే ఉందని చెప్పి జనాన్ని వెనకడుగు పట్టించడమే రాజకీయమైంది. దేశం వ్యర్థకలహాలు, కత్తివైరాలతో సంకుల సమరాంగణమైంది. జనాన్ని చీల్చి పాలించడమే అధికార పరమపదానికి సోపానమైంది. దేశమనే దొడ్డవృక్షం ప్రేమలనే పూలెత్తడం లేదుబీ వైర, విద్వేషాల విరితావులు వీస్తోంది. ఆ చెట్టు మూలం మనుషుల చెమటతో తడిసి ధనమనే పంట పండించాలన్న కవి ఆశాభావం, ఇప్పటికీ గట్టిగా వేటుపడని నిరుద్యోగపు జడలమర్రి కింద నిలువునా సమాధి అయే ఉంది. దేశమంటే మనుషులనే కాదు, ఆ మనుషులకు ఏది అత్యవసరమో గురజాడ ఉద్ఘాటిస్తాడు. తిండి కలిగితె కండ కలదోయ్, కండగలవాడేను మనిషోయని, మనిషిని నిర్వచిస్తాడుబీ ఈసురోమని మనుషులుంటే దేశమేగతి బాగుపడుతుందంటాడుబీ మనిషి సంపూర్ణ జవసత్వాలతో హుందాగా శిరసెత్తుకు జీవిస్తూ దేశాభివృద్ధిలో భాగస్వామి అవడానికీ, తిండిపుష్టికీ ఉన్న అన్యోన్య సంబంధాన్ని ఆనాడే నొక్కిచెబుతాడు. అటువంటిది, యావత్ప్రజలకూ పుష్టికరమైన ఆహారాన్ని సమకూర్చే లక్ష్యానికి ఇప్పటికీ యోజనాల దూరంలోనే ఉన్నాం. పోషకాహార లోపంతో ఉసూరుమంటున్న ప్రపంచ బాలల్లో 50 శాతం భారత్‌లోనే ఉన్నారనీ, కేవలం పదిశాతం మందికే పోషకాహారం అందుతోందనీ గణాంకాలు చెబుతున్నాయి. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 ప్రకారం, అయిదేళ్ళ లోపు వయసు పిల్లల్లో శారీరకమైన ఎదుగుదల లోపించినవారు 35 శాతానికి పైగా, బలహీనులు దాదాపు 20 శాతమూ ఉన్నారు. రక్తహీనతను ఎదుర్కొంటున్న పురుషులు, మహిళలు, పిల్లల శాతం గరిష్ఠంగా 67 నుంచి కనిష్ఠంగా 25 వరకూ ఉంది. 2023 లెక్కల ప్రకారమే మన దేశంలో 74 శాతం మందికి ఆరోగ్యకరమైన ఆహారం అందుబాటులో లేదు. ప్రపంచ ఆకలి సూచిలో భారత్ స్థానం ఆందోళన గొలుపుతూ 28.7 దగ్గర ఉంది. భారత్ త్వరలోనే 5 ట్రిలియన్ల ఆర్థికత అవుతుందనీ, ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థికతలలో మూడవది కాబోతోందనీ పాలకులు అరచేతి స్వర్గాలు ఆవిష్కరిస్తుంటే అసలు నిజాలు ఇలా నిలువునా వెక్కిరిస్తున్నాయి. ఇప్పటికీ దేశ జనాభాలో సగానికి పైగా, 81 కోట్లమంది నెలకు అయిదు కిలోల రేషన్ పైనే ఆధారపడుతున్నారు. ఈ మాత్రానికీ నోచుకోని వలస, అసంఘటిత రంగ శ్రామికులు 8 కోట్లమంది ఉన్నారు. జనాభా లెక్కల సేకరణ సకాలంలో జరిగి ఉంటే ఈ సంఖ్య ఇంకా పెరిగేదంటున్నారు. కోవిడ్ దరిమిలా వీరిని కూడా ఆహార భద్రతా చట్టం కిందికి తేవాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలు బేఖాతరయ్యాయి. పైగా తాజా బడ్జెట్‌లో ఆహార సబ్సిడీపై ఇంకా కోత పడింది. పోషకాహార లోపం వల్ల భారత్ తన స్థూల జాతీయోత్పత్తిలో ఏకంగా 4 శాతం నష్టపోతోంది. తిండికి, కండకు, మనిషికిబీ దేశాభివృద్ధిలో మనిషి పాత్రకు ఉన్న అన్యోన్యాన్ని ఆనాడే చెప్పిన గురజాడది ఎంత గొప్ప ముందుచూపు! దేశభక్తిని, దేశభుక్తితో మేళవించిన గురజాడ గీతం అంతర్జాతీయ గీతమే కాగలిగినదైనా రాష్ట్రీయ గీతం కూడా కాకపోవడం విషాదం కాదూ!

## నాలుగో రోజూ పెరిగిన సుజ్లాన్ స్టాక్..
# కొత్త టార్గెట్-స్టాప్ లాస్ ఇవే..




ఢిల్లీ : భారత ప్రభుత్వం గ్రీన్ ఎనర్జీ లక్ష్యాలకు అనుగుణంగా రెన్యూవబుల్ ఎనర్జీ రంగానికి చెందిన అనేక స్టాక్స్ లాభపడుతున్నాయి. ఈ క్రమంలో విండ్ ఎనర్జీ రంగంలో అగ్రగామిగా ఉన్న సుజ్లాన్ వరుస పెరుగుదలతో ఇన్వెస్టర్లను ఉత్తేజపరుస్తున్నాయి. ఈ క్రమంలో నేడు సుజ్లాన్ ఎనర్జీ షేర్లు ఇంట్రాడేలో 3.5 శాతం లాభపడి వరుసగా నాలుగో రోజు కూడా మార్కెట్ల ప్రతికూలతల మధ్య ముందుకు సాగుతోంది. దీంతో నేడు స్టాక్ తన సరికొత్త 52 వారాల గరిష్ఠాన్ని తాకింది. దీంతో మల్టీబ్యాగర్ రెన్యూవబుల్ ఎనర్జీ కంపెనీ మార్కెట్ క్యాప్ తొలిసారిగా శుక్రవారం లక్ష కోట్ల మార్కును దాటిన తర్వార నేడు రూ.1.07 లక్షల కోట్లుగా నిలిచింది. ఈ క్రమంలో నేడు కంపెనీ షేర్లు అత్యధికంగా రూ.79.30 స్థాయికి ఉదయం చేరుకున్నాయి. టెక్నికల్స్ పరిశీలిస్తే ఇప్పటికీ స్టాక్ తన బులిష్ జోన్ లో కొనసాగుతోంది. ఇది కంపెనీ షేర్లలో అధికంగా కొనుగోలుదారులను సూచిస్తోంది. రెన్యూవబుల్ ఎనర్జీ స్టాక్ ఓవర్‌బాట్ జోన్‌లో ట్రేడింగ్ అవుతోంది. మల్టీబ్యాగర్ స్టాక్ %=ూ×% 77.3 వద్ద ఉంది. దీనికి ముందు శుక్రవారం ట్రేడింగ్ సెషన్లో కంపెనీ షేర్లు 5 శాతం అప్పర్ సర్క్యూట్ తాకి ఒక్కోటి రూ.76.58 స్థాయికి చేరుకున్న సంగతి తెలిసిందే. గడచిన ఏడాది కాలంలో కంపెనీ షేర్ల ధర 52 వారాల కనిష్ఠం నుంచి 312 శాతం పెరిగి ఇన్వెస్టర్లకు భారీ లాభాలను అందించింది. అలాగే స్టాక్ మూడేళ్ల కాలంలో 1218% లాభపడింది. కంపెనీ షేర్లపై బ్రోకరేజ్ వ్యూహాన్ని పరిశీలిస్తే.. ఇటీవల స్టాక్ రూ.71 జోన్ లక్ష్యాన్ని అధిగమించిందని ప్రభుదాస్ లిల్లాధర్ టెక్నికల్ రీసెర్చ్ అనలిస్ట్ షిజు కూతుపలక్కల్ పేర్కొన్నారు. ప్రస్తుతం స్టాక్ బలమైన అప్‌ట్రెండ్‌తో ర్యాలీ చేస్తోందని చెప్పారు. ఈ క్రమంలో రానున్న రోజుల్లో స్టాక్ స్టాక్ ధర రూ.82-రూ.98 స్థఆయిలకు చేరుకోవచ్చని టార్గెట్ ధరను అందించారు. ఈ క్రమంలో రిటైల్ ఇన్వెస్టర్లు రూ.71ని స్టాప్ లాస్ ధరగా కొనసాగించాలని పేర్కొన్నారు. ఇదే క్రమంలో శాంక్టమ్ వెల్త్ హెడ్ డెరివేటివ్స్ %఑% టెక్నికల్ ఆదిత్య అగర్వాల్ కంపెనీ షేర్లు రానున్న కొన్ని నెలల్లో రూ.94-102 స్థాయికి చేరుకోవచ్చని చెప్పారు. అయితే రూ.64 స్టాప్ లాస్ ధరగా కొనసాగించాలని సూచించారు.

మిగిలిన బ్రోకరేజ్ సంస్థలు..

ఆనంద్ రాఠీ సెక్యూరిటీస్- టార్గెట్ ధర రూ.80, స్టాప్ లాస్ ధర రూ.65,యెస్ సెక్యూరిటీస్- టార్గెట్ ధర రూ.80, స్టాప్ లాస్ ధర రూ.65,,జియోజిత్ సెక్యూరిటీస్ కంపెనీ షేర్లకు బై రేటింగ్ అందించింది.,Hedged.in స్టాక్ టార్గెట్ ధరను రూ.89గా ప్రకటించింది,

## ఈ ఒక్క నిర్ణయంతో ముగ్గురు భారత ఆటగాళ్లకు హార్ట్ బ్రేక్.. బిగ్ షాకిచ్చిన ఐసీసీ.. అదేంటంటే?



ఢిల్లీ : ఆగస్ట్ 12న, ఐసిసి జులై 2024 నెల కోసం పురుషుల, మహిళల విభాగాల్లో ప్లేయర్ ఆఫ్ ది మంత్‌ను ప్రకటించింది. ఐసీసీ ఈ నిర్ణయంతో ముగ్గురు భారత ఆటగాళ్లు నిరాశకు గురయ్యారు. ఈసారి పురుషుల విభాగంలో ఇంగ్లండ్‌కు చెందిన గస్ అట్కిన్సన్, భారతదేశానికి చెందిన వాషింగ్టన్ సుందర్, స్కాట్లాండ్‌కు చెందిన చార్లీ క్యాజిల్ పేర్లు నామినేషన్‌లో చేరాయి. మహిళల విభాగంలో షెఫాలీ వర్మతో పాటు శ్రీలంకకు చెందిన చమరి అటపట్టు, భారత్‌కు చెందిన స్మృతి మంధాన పేర్లను చేర్చారు.

ప్లేయర్ ఆఫ్ ది మంత్ ఎవరు?

స్వదేశంలో వెస్టిండీస్‌తో జరిగిన తొలి టెస్టు సిరీస్‌లో తుఫాన్ ప్రదర్శన చేసినందుకు ఈసారి ఇంగ్లండ్ ఫాస్ట్ బౌలర్ గుస్ అట్కిన్సన్‌కు పురుషుల విభాగంలో ప్లేయర్ ఆఫ్ ద మంత్ అవార్డు లభించింది. అతను భారతదేశానికి చెందిన వాషింగ్టన్ సుందర్, స్కాట్లాండ్‌కు చెందిన చార్లీ క్యాజిల్‌లను ఓడించి ఈ జాబితాలో అగ్రస్థానంలో నిలిచాడు. ఈసారి మహిళల విభాగంలో ప్లేయర్ ఆఫ్ ద మంత్ అవార్డు శ్రీలంకకు చెందిన చమరి అటపట్టుకు లభించింది. వెస్టిండీస్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో, ఇంగ్లండ్ సిరీస్ గెలవడంలో గుస్ అట్కిన్సన్ కీలక పాత్ర పోషించాడు. వెస్టిండీస్‌తో జరిగిన తన మొదటి మ్యాచ్‌లో అట్కిన్సన్ 12 వికెట్లు తీశాడు, లార్డ్స్‌లో రెండు ఇన్నింగ్స్‌లలో ఐదు వికెట్లు పడగొట్టాడు. తన అరంగేట్రం టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 45 పరుగులకు 7 వికెట్లు, రెండో ఇన్నింగ్స్‌లో 61 పరుగులకు 5 వికెట్లు పడగొట్టాడు. మహిళల ఆసియా కప్‌లో శ్రీలంకకు చెందిన చమరి అటపట్టు 146.86 స్ట్రైక్ రేట్‌తో 304 పరుగులు చేసింది. అటపట్టుకు ఇది అతనికి నాలుగో ప్లేయర్ ఆఫ్ ద మంత్ అవార్డు కావడం గమనార్హం. ఈ విషయంలో, ఆమె ఇప్పుడు నాలుగుసార్లు ఈ అవార్డును గెలుచుకున్న ఆస్ట్రేలియాకు చెందిన యాష్లే గార్డనర్ కంటే మాత్రమే వెనుకబడి ఉంది.

## 38 ఏళ్ల తర్వాత వన్డేల్లో చెత్త రికార్డ్ నమోదు చేసిన భారత బ్యాటర్లు.. అదేంటో తెలుసా?



ఢిల్లీ : భారత జట్టు ఇటీవల శ్రీలంక పర్యటనలో 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను ఆడుతున్నట్లు కనిపించింది. దీంతో ఈ సిరీస్‌లో టీమిండియా 2-0 తేడాతో ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. ఇప్పుడు ఈ ఏడాది టీమ్ ఇండియా ఎలాంటి వన్డే మ్యాచ్ ఆడదు. అదే సమయంలో 2024లో వన్డే క్రికెట్‌లో భారత జట్టు బ్యాట్స్‌మెన్స్ పేలవ ప్రదర్శన కనిపించింది. దీంతో 38 ఏళ్ల రికార్డు కూడా బద్దలైంది. ఎందుకంటే ఈ ఏడాది వన్డే క్రికెట్‌లో ఏ భారత బ్యాట్స్‌మెన్ ఒక్క సెంచరీ కూడా చేయలేకపోయాడు. చివరిసారిగా మహమ్మద్ అజారుద్దీన్ కెప్టెన్సీలో కనిపించింది. ఏడాదిలో ఏ భారత బ్యాట్స్‌మెన్ వన్డే మ్యాచ్‌లో సెంచరీ చేయలేకపోయాడు.

ఈ ఏడాది వన్డేల్లో భారత బ్యాట్స్‌మెన్ ఎవరూ సెంచరీ చేయలేకపోయారు..

టీ20 క్రికెట్‌లో ఈ ఏడాది టీమిండియా ఆటతీరు అద్భుతంగా ఉంది. దీని కారణంగా రోహిత్ శర్మ కెప్టెన్సీలో భారత జట్టు 2024 %ు%20 ప్రపంచ కప్ టైటిల్‌ను కూడా గెలుచుకుంది. కానీ, వన్డే క్రికెట్‌లో భారత బ్యాట్స్‌మెన్ మెరుపు కనిపించలేదు. దీని కారణంగా 2024లో ఏ భారత బ్యాట్స్‌మెన్ వన్డే మ్యాచ్‌లో సెంచరీ చేయలేకపోయాడు. 38 ఏళ్ల తర్వాత ఈ ఏడాది వన్డే క్రికెట్‌లో టీమిండియా బ్యాట్స్‌మెన్ ఒక్క సెంచరీ కూడా చేయకపోవడం ఇదే తొలిసారి. ఇంతకు ముందు, ప్రతి సంవత్సరం ఏదో ఒక బ్యాట్స్‌మెన్ వన్డే మ్యాచ్‌లలో సెంచరీ చేయడం జరిగింది.

చివరిసారిగా 1985లో..

1985లో టీమ్ ఇండియాతో చివరిసారి ఇలా జరిగింది. 1985లో కూడా వన్డే క్రికెట్‌లో ఏ భారత బ్యాట్స్‌మెన్ కూడా సెంచరీ చేయలేకపోయాడు. 1985లో భారత జట్టు కెప్టెన్ మహ్మద్ అజారుద్దీన్ అత్యధిక ఇన్నింగ్స్‌లో 93 పరుగులు చేశాడు.

ఈ ఏడాది రోహిత్ అతిపెద్ద ఇన్నింగ్స్..

ఈసారి 2024లో వన్డే క్రికెట్‌లో కెప్టెన్ రోహిత్ శర్మ వన్డే మ్యాచ్‌లో అతిపెద్ద ఇన్నింగ్స్‌ను నమోదు చేశాడు. శ్రీలంకతో జరిగిన వన్డే సిరీస్‌లో రోహిత్ 65 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. ఈ ఏడాది భారత బ్యాట్స్‌మెన్‌లో ఇదే అత్యధిక వన్డే ఇన్నింగ్స్. ఈ ఏడాది టీమ్ ఇండియా కేవలం టీ0, టెస్టు మ్యాచ్‌లు మాత్రమే ఆడనుంది.

# గూగుల్ నుంచి కొత్త ఉత్పత్తులు.. లాంచింగ్‌కు ముహూర్తం ఫిక్స్.. లిస్ట్‌లో ఏమున్నాయంటే..




టెక్ ప్రియులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న మేడ్ బై గూగుల్ ఈవెంట్ 2024కు ముహూర్తం ఖరారైంది. ఆగస్టు 13వ తేదీన కాలిఫోర్నియా, మౌంటేన్ వ్యూలో గూగుల్ హెడ్ క్వార్టర్స్ లో గూగుల్ హెడ్ క్వార్టర్స్ లో ఈ ఈవెంట్ జరగనుంది. దీనిలో అనేక కొత్త ఉత్పత్తులను గూగుల్ పరిచయం చేయనున్నట్లు తెలుస్తోంది. వాటిల్లో నెక్స్ట్ జెన్ గూగుల్ పిక్సల్ ఫోన్ గూగుల్ పిక్సల్ 9 సిరీస్ తో పాటు పిక్సల్ వాచ్ 3, పిక్సల్ బడ్స్ ప్రో2, కొన్ని ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఉత్పత్తులు కూడా గూగుల్ ఆవిష్కరించనున్నట్లు ఆన్ లైన్ సంస్థలు నివేదించాయి. వాటి పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం..

**కొత్త పిక్సల్ 9 సిరీస్..**

ఇప్పటికే ఈ ఏడాది గూగుల్ పిక్సల్ 8 , గూగుల్ పిక్సల్ 8 ప్రో వంటివి లాంచ్ అయ్యాయి. ఇప్పుడు పిక్సల్ 9 సిరీస్ ను ఆవిష్కరించనుంది. దీనిలో మూడు ఫోన్లు ఉండే అవకాశం ఉంది. గూగుల్ పిక్సల్ 9, పిక్సల్ 9 ప్రో, పిక్సల్ 9 ప్రో ఎక్స్ఎల్, పిక్సల్ 9 ప్రో ఫోల్డ్ ఉన్నాయి.



**పిక్సెల్ వాచ్ 3..**

ఈ వాచ్ లాంచింగ్ ను గూగుల్ అధికారికంగా ధ్రువీకరించనప్పటికీ.. ఇది ఈవెంట్‌లో ప్రారంభిస్తారని కొన్ని ఆన్ లైన్ నివేదికలు సూచిస్తున్నాయి. ఈ కొత్త స్మార్ట్‌వాచ్ రెండు పరిమాణాలలో- 41ఎంఎం, 45ఎంఎం పరిమాణాల్లో అందుబాటులో ఉంటుందని భావిస్తున్నారు. 2,000-నిట్ డిస్‌ప్లే, సన్నని బెజెల్‌లు, వేగవంతమైన చార్జింగ్ సామర్థ్యాలతో ఎక్కువ కాలం ఉండే బ్యాటరీ ఉన్నాయి. గూగుల్ అధునాతన రన్నింగ్ మెట్రిక్‌లను కూడా చేర్చుతుందని పుకారు ఉంది. ఇది వాచ్ వ్యాయామ ట్రాకింగ్ సామర్థ్యాలను మెరుగుపరుస్తుంది.




**పిక్సల్ బడ్స్ ప్రో 2..**

దీని గురించి కూడా అధికారికంగా వెల్లడి కాలేదు. అయినప్పటికీ గూగుల్ బడ్స్ ప్రో 2ని పరిచయం చేస్తుందని కొన్ని పుకార్లు సూచిస్తున్నాయి. తర్వాతి తరం ఇయర్‌బడ్‌లు కొత్త రంగుతో సుపరిచితమైన గుడ్డు ఆకారపు ఛార్జింగ్ కేస్, ఇన్-ఇయర్ డిజైన్‌ను కలిగి ఉంటాయని భావిస్తున్నారు. రాస్ప్బెర్రీ, మోజిటో, పోర్సిలీన్, హేజ్ వంటి ఆప్షన్లు ఉన్నాయి. ఈ వైర్‌లెస్ ఇయర్‌బడ్‌లు సౌండ్ క్వాలిటీ, బ్యాటరీ లైఫ్‌లో మెరుగుదలలను అందించే అవకాశం ఉంది, ఆడియో మార్కెట్‌లో గూగుల్ ఉనికిని మరింత పటిష్ఠం చేస్తుందని చెబుతున్నారు.



**ఆండ్రాయిడ్ 15, జెమిని ఏఐ..**

కొత్తగా రానున్న పిక్సెల్ ఫోన్‌లు కూడా సరికొత్త ఆండ్రాయిడ్ 15తో వస్తాయని భావిస్తున్నారు. ఆండ్రాయిడ్ 15 విడుదలను గూగుల్వచ్చని ఆలస్యం చేయనివేదికలు ఉన్నప్పటికీ.. ఈ ఈవెంట్లోనే దాని ప్రకటన ఉంటుందని చెబుతున్నారు. కానీ ఇది ధ్రువీకరించుకోలేదు. దీంతో పాటు గూగుల్ జెమిని ఏఐ అసిస్టెంట్ ను విస్తరించనున్నట్లు తెలుస్తోంది. ఏఐ-శక్తితో పనిచేసే అసిస్టెంట్ మెరుగైన స్మార్ట్ హోమ్ నియంత్రణలు, ఈవెంట్ వివరాల కోసం మెమరీ, గతంలో వీక్షించిన కంటెంట్‌ను రీకాల్ చేయగల సామర్థ్యం వంటి కొత్త ఫీచర్‌లను అందిస్తుందని చెబుతున్నారు. ఈ పురోగతులు వినియోగదారులకు మరింత వ్యక్తిగతీకరించిన అనుభవాన్ని అందిస్తూ.. జెమిని ఏఐని మరింత ఆకర్షణీయంగా మారుస్తుందని చబుతున్నారు.

# జీయో,ఎయిర్‌టెల్ లకు కోలుకోలేని షాకిచ్చిన బిఎస్‌యన్‌యల్..




## రూపాయికే రీఛార్జ్ ప్లాన్

ఒకప్పుడు దేశంలో టెలికాం రంగంలో దిగ్గజ కంపెనీగా గుర్తింపు తెచ్చుకున్న బీఎస్ఎన్ఎల్.. ఆ తర్వాత ప్రైవేటు టెలికాం కంపెనీలైన ఎయిర్‌టెల్, జియోల రాకతో భారీగా నష్ట పోయింది. ఇప్పటి వరకు కోలుకోలేదు. అయితే ఏ టెలికాం కంపెనీలైతే.. బీఎస్ఎన్ఎల్ పరుగుకు చెక్ పెట్టాయో.. ఇప్పుడు అదే ప్రైవేటు టెలికాం కంపెనీలు తీసుకున్న నిర్ణయంతో బీఎస్ఎన్ఎల్‌కు డిమాండ్ భారీగా పెరిగింది. గత నెల అనగా జూలైలో ప్రైవేటు టెలికాం కంపెనీలైన ఎయిర్‌టెల్, జియోలు రీఛార్జ్ ప్లాన్ ధరలను ఒక్కసారిగా పెంచిన సంగతి తెలిసిందే. ఒక్కో ప్లాన్ మీద 11-25 శాతం వరకు పెంచాయి. ఇది కస్టమర్ల మీద భారాన్ని మోపింది. దాంతో చాలా




మంది ఎయిర్‌టెల్, జియో వంటి ప్రైవేటు టెలికాం కంపెనీల కస్టమర్లు.. బీఎస్ఎన్ఎల్‌కు మారుతున్నారు. ఒక్క జూలై నెలలోనే లక్షలాది మంది బీఎస్ఎన్ఎల్‌కు పోర్ట్ అయ్యారు. ఇక మారుతున్న పరిణామాలకు అనుకూలంగా.. కస్టమర్లను ఆకట్టుకోవడం కోసం అన్ని రకాల ప్రయత్నాలు చేస్తోంది బీఎస్ఎన్ఎల్. వినియోగదారుల కోసం ప్రైవేటు టెలికాం కంపెనీల కన్నా తక్కువ ధరకే రీఛార్జ్ ప్లాన్స్‌ను అందుబాటులోకి తేస్తుంది. అలానే 4జీ సేవలను కూడా ప్రారంభించింది. ఈ క్రమంలో తాజాగా మరోసారి ఎయిర్‌టెల్, జియోలకు భారీ షాకిచ్చింది బీఎస్ఎన్ఎల్. కేవలం ఒక్క రూపాయి ధరకే రీఛార్జ్ ప్లాన్‌ను తీసుకొచ్చింది. ఆ వివరాలు..

ఒకరోజుకి.. ఒక్క రూపాయి..

వినియోగదారుల కోసం కోసం బీఎస్ఎన్ఎల్ అత్యంత చౌకైన రీఛార్జ్ ప్లాన్‌ను తీసుకొచ్చింది. అదే 91 రూపాయల ప్లాన్. ఇక దీని వ్యాలిడిటీ 90 రోజులు. అంటే ఒక్క రోజుకు ఒక్క రూపాయి రీఛార్జ్ అన్నమాట. ఇంత తక్కువ ధరలో.. ఏ ప్రైవేటు టెలికాం కంపెనీలో కూడా రీఛార్జ్ ప్లాన్స్ లేవు. ఇక మీదట రావు కూడా. ఇక బీఎస్ఎన్ఎల్ తెచ్చిన ఈ ప్లాన్‌ను రీఛార్జ్ చేసుకుంటే.. కాల్ కాస్ట్ నిమిషానికి 15 పైసలు పడుతుంది. అలానే కేవలం 1 పైసాకే 1 ఎంబీ డేటా అందుబాటులో ఉంటుంది. ఈ ప్లాన్ గ్రామీణ ప్రాంత కస్టమర్లకు బాగా ఉపయోగపడుతుందని చెప్పవచ్చు.

మరో చౌకన ప్లాన?.. రూ.107

బీఎస్ఎన్ఎల్ అందించే మరో చౌకన ప్లాన్ రూ.107. దీని వ్యాలిడిటీ ఏకంగా 35 రోజులు. అపరిమిత కాల్‌లకు బదులుగా వినియోగదారులు అన్ని నెట్‌వర్క్‌లలో 200 కాలింగ్ నిమిషాల వరకు మాట్లాడుకోవచ్చు. అయితే ఈ ప్లాన్‌లోని డేటా భత్యం మొత్తం 35 రోజుల వ్యవధిలో 3జీబీకి పరిమితం చేయబడింది. వచ్చే ఏడాది మార్చి నాటికి దేశవ్యాప్తంగా 4జీ సేవలతోపాటు తర్వాత క్రమంగా 5జీ సేవలను కూడా అందుబాటులోకి తెస్తామమని ఇటీవల కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇదే జరిగితే.. ఇక బీఎస్ఎన్ఎల్ మళ్లీ నంబర్ 1గా ఎదుగుతుంది.

# ఆ రంగంలో దేశాన్ని శాశించే మరో ప్లాన్ వేసిన అంబానీ! 5 లక్షల కోట్ల పెట్టుబడితో!



ముఖేష్ అంబానీ.. వ్యాపార సామ్రాజ్యం.. అంచె లంచెలుగా విస్తరిస్తోంది. అన్ని రంగాల్లో దూసుకు పోతున్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ దేశంలోనే కాక ప్రపంచవ్యాప్తంగా తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరిస్తోంది. అనేక రంగాల్లోకి అడుగుపెడుతుంది. ఇప్పటికే టెలికాం వంటి రంగంలోకి ఎంట్రీ ఇచ్చి.. విజయవంతంగా కొనసాగుతున్న ముఖేష్ అంబానీ ఇప్పుడు మరో రంగంపై దృష్టి సారించారు. ఏకంగా 5 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు రెడీ అయ్యారు. ఈ నిర్ణయంతో దేశంలో ఆ రంగాన్ని శాసించే శక్తిగా రిలయన్స్ ఇండస్ట్రీ ఎదగనుంది. ఇంతకు ముఖేష్ అంబానీ ఎంట్రీ ఇవ్వబోతున్న రంగం ఏది.. ఎందుకు ఇంత భారీ ఎత్తున పెట్టుబడి పెడుతున్నారు అంటే.. ప్రస్తుతం ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న అతి పెద్ద సమస్య.. గ్లోబల్ వార్మింగ్. అభివృద్ధి పేరిట ప్రపంచ దేశాలు చేపడుతున్న చర్యలు వాతావరణాన్ని, పర్యవరణాన్ని నాశనం చేస్తోన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే భారత్ సహా ప్రపంచ దేశాలు.. కర్బన ఉద్గారాలను తగ్గిస్తూ.. నెట్ జీరో దిశగా కదలాలని భావిస్తున్నాయి. అందుకోసం గ్రీన్ ఎనర్జీపై దృష్టి పెడుతున్నాయి. ఇందుకు తగ్గట్టుగానే ఆయా దేశాల వ్యాపారవేత్తలు ప్రణాళికలు రచిస్తున్నారు. ఇక మన దేశంలో అంబానీ, అదానీలు అదే ప్రయత్నాల్లో ఉన్నారు. అయితే అంబానీ మాత్రం ఓ అడుగు ముందుకేసి.. ఏకంగా 5 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడితో.. భారీ ప్లాన్‌కు తెర తీశారు. గ్రీన్ ఎనర్జీ రంగంలో భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ముఖేష్ అంబానీ రెడీ అయ్యారు. దీనిలో భాగంగా గుజరాత్‌లో ఏకంగా ఓ సోలార్ విలేజ్‌ను నెలకొల్పబోతున్నారు. ఈ ఏడాదిలోనే దీన్ని ప్రారంభిచబోతున్నట్లు రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రకటించింది. వేఫర్స్, పాలీ సిలికాన్, గ్లాస్, పీవీ మాడ్యూల్స్, సెల్స్ వంటి పలు ఉత్పత్తులను ఇక్కడ తయారు చేయడానికి ప్రణాళికలు రచిస్తోంది. ఇక ప్లాంట్‌లో ముందుగా సెల్ ఉత్పత్తి చేయబోతున్నట్లు రిలయన్స్ తాజాగా ప్రకటించిన కంపెనీ వార్షిక నివేదికలో వెల్లడించింది. ఇప్పటికే తాము తయారు చేసిన సోలార్ ప్యానెళ్లకు బీఐఎస్ సర్టిఫికెట్ లభించినట్లు రిలయన్స్ చెప్పుకొచ్చింది.



ఇతర రంగాలతో పోలిస్తే..

గ్రీన్ ఎనర్జీ విభాగం మరో ఐదేళ్లలో భారీ వృద్ధి నమోదు చేయడం ఖాయమని విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ ఈ రంగంలో భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టడానికి కంపెనీగా గర్తింపు ముందుకు వచ్చింది. అంతేకాక ఎలక్ట్రిఫయర్‌లను తయారు చేసేందుకు గాను తమ కంపెనీ ప్రభుత్వ సహాయానికి అర్హత సాధించినట్లు రిలయన్స్ మరో గుడ్ న్యూస్ చెప్పింది. ఈ క్రమంలోనే గ్రీన్ ఎనర్జీ రంగంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడమే కాక.. ఏకంగా 5 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టడానికి ముందుకు వచ్చింది. దానిలో భాగంగా.. గుజరాత్ జామ్ నగర్‌లో ఈ ప్లాంట్‌ను స్థాపించనుంది. గుజరాత్‌లోని జామ్ నగర్‌లో స్థాపించనున్న ఈ గిగా ప్లాంట్‌కు ధీరుభాయ్ అంబానీ గ్రీన్ ఎనర్జీ కాంప్లెక్స్‌గా నామకరణం చేశారు.